VISALAANDHRA VIJAYAWADA Phone No 576

4 పేజీలు 6 పయాసైసల రిజిస్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

7 సంపుటి] విజయవాడ • 17 జనవరి 1959 • శనివారం [సంచిక 296

హైద్రాబాదుకు టిటోరాక

హైదరాబాదు, జనవరి 16

మార్షల్ టిటో పరిపాలనం ఢిల్లీకు చి ప్రత్యేక విమానంలో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రులూ, అధికారులూ పుష్పగుచ్ఛములూ ఇచ్చి స్వాగతం ఇచ్చారు. పాయంత్రం అయన సోలార్ జంగ్ మ్యూజియం చార్మినార్ మొదలైన ప్రదేశాలు సందర్శిస్తారు. రేపు గోల్కొండలోటు చూస్తారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రసంగిస్తారు. (పి వి)

అనంత రామన్ కమిటీ నివేదిక

హైదరాబాదు జనవరి 16

వివిధ రకాల భూమి శిస్తులూ పరిశీలించి వాటన్నిటినీ ఒక పద్ధతికి కొనివచ్చేందుకు నియమితమైన అనంత రామన్ కమిటీవారు తమ నివేదిక రచనను పూర్తి చేశారు. ఈ నెలాఖరున అ నివేదికను ప్రభుత్వానికి సమర్పించగలరని తెలుస్తోంది. (పి వి)

రిక్షాకార్మికులపై పోలీసు లాఠీఛార్జి, బాష్పవాయువు ప్రయోగం

వందమందికి పైగా కార్మికులకు ప్రజలకు గాయాలు, మరికొన్ని అరెస్టులు

ప్రభుత్వ నిర్బంధ విధానం ఫలితంగా విజయవాడలో ఉద్రిక్తపరిస్థితి

విజయవాడ, జనవరి 16

విజయవాడలోని హనుమాన్ పేటలో శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న రిక్షాకార్మికులపై పోలీసులు నేటి ఉదయం లాఠీఛార్జీ చేశారు. 100 మందికి బాగా దెబ్బలు తగిలాయి. పోలీసులు బాష్పవాయువుకూడా ప్రయోగించారు. ప్రభుత్వ నిర్బంధవిధానం ఫలితంగా నగరంలో అంతకంతకు ఉద్రిక్త వాతావరణం పెరిగిపోతున్నది.

నగరంలో కలుచోట్ల పోలీసులు నిర్బంధవిధిగా లాఠీఛార్జీలు పాల్పడ్డారు.

ఈ లాఠీఛార్జీ ఫలితంగా శ్రీ పుల్లా సూరి తలపగిలింది. శ్రీ సుబ్బారావు, నాగేశ్వర్రావు చెయ్యి తొలగిపోయింది. శ్రీ కనకాల శాస్త్రయ్యగారిని నాలుగో ఎక్కడంటం తర్వాతకూడా పోలీసులు తీవ్రంగా కొట్టారు. వీరు మరికొందరు, శ్రీ కాట్ల సూర్యరావు, వెల్లంకి నారాయణరావు గార్లకుకూడా తీవ్రమైన గాయాలు తగిలినవి. గాయపడినవారిలో శ్రీయుతులు ఘానమ్ సుబ్బయ్య, కె. గోపాల్, సూర్యయ్య, బూక్కి కంగులుకూడా కలరని తెలుస్తోంది. శ్రీ కొడాల వెంకటేశ్వర్లు, రెడ్డి వెంకటేశ్వర్లు గార్లు తలలు పగిలినవి.

హనుమాన్ పేటలోని ఒక దొడ్డి నుంచి రిక్షాలు మూసుకు పోలీసుల నుజోలుంతో పదకొండు రిక్షాలను బయటకు తీసి, ప్రదర్శనం జరిపారు. ఈ రిక్షాబళ్ళు ప్రభుత్వ అనుమతితో నెల్లేలా, రిక్షా కార్మికుల అయిదుచోట్ల శాంతియుతంగా పికెటింగ్ చేశారు. పికెటర్లను పోలీసులు నిర్దాక్షిణ్యంగా, కర్రతో తిమ్మేటట్లు కొట్టారు.

ఈ సంఘటనలనుచూస్తూ నిలబడిన 2 వేలమంది ప్రజలపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

నేటి ఉదయం 11½ గంటలకు యిక్కడి హనుమాన్ పేటలో తల్లాటి రిక్షాయజమానులు రిక్షాలను బయటకు తీయ ప్రయత్నించగా వారితో 700 మంది కార్మికులు పికెటింగ్ ప్రారంభించారు. శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న రిక్షా కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి చేసి, అకారణంగా బాష్పవాయువును ప్రయోగించారు. పరుగుందిని అరెస్టు చేశారు.

లాఠీఛార్జీ ప్రయోగించాల్సిన అవసరం లేకపోయినా శాంతియుతంగా పికెటింగ్ జరుపుతున్న కార్మికులపై పోలీసుల లాఠీఛార్జీ, బాష్పవాయువును ప్రయోగించడాన్ని ఈ దృశ్యాన్ని తిలకించిన ప్రజలు తీవ్రంగా నిరసించారు.

ఉత్కట్టోపీలు ధరించిన పోలీసులు వెంట తీసుకొని మూడు పోలీసు వ్యాన్లలో పోలీసు అధికారులు యజమానుల రిక్షాప్రదర్శనను జనరల్ ఆస్పత్రి రోడ్డుమీద నుండి బస్ స్టాండు మీదుగా తీసుకొని వెడుతూ చేస్తుంటారు.

రిక్షాకార్మికులపై దౌర్జన్యకాండను ఖండిస్తూ శిబిరం కాంగ్రెసు కార్యదర్శి కొంతమంది అరెస్టులో కూర్చొని కార్మికుల్ని కొట్టించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారి పేర్లు

పోలీసు లాఠీఛార్జీతల్లో దెబ్బలతిని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పేర్లు ఇవి. రిక్షా కార్మికులు గోపయ్య, రామయ్య, శ్రీ రామయ్య ఆనందరావు, చిట్టుపల్లి ప్రసాదరావు గార్లు.

కాంగ్రెసు శాసన సభ్యుని ఎన్నిక రద్దు

కటక్, జనవరి 16

ఒరిస్సా రాష్ట్రపరిధిలో ఆనందపూర్ ద్విసభ్య నియోజకవర్గంలోని జనరల్ స్థానానికి 1958 మే నెలలో జరిగిన ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నరసింగ్ రాయణ ధంత్ దేవ్ ఎన్నిక చెల్లదేరదని ఎన్నికల న్యాయస్థానం రద్దు తీర్పు చెప్పారు.

మావోసేటుంగ్

టోకియో, జనవరి 15

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 21వ మహాసభకు హాజరయ్యే జపాన్ సోషలిస్టు ప్రతినిధివర్గానికి మావోసేటుంగ్ నాయకత్వం వహిస్తారని జపాను విశేషాంగ కార్యాలయంవారు అంటున్నారు.

శాంతి రక్షణకు మార్షల్ టిటో నెహ్రూల దృఢ నిశ్చయం

ఉభయుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 16

శాంతిని కాపాడ్డానికి శాంతియుత పద్ధతులద్వారా, సంప్రతింపులద్వారా అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ఇకముందుకూడా శాయశక్తులా పాటుపడతామని భారత ప్రధాని నెహ్రూ, యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో నేడొక సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటించారు.

మార్షల్ టిటో, ప్రధాని నెహ్రూలు నిన్న మూడు గంటలసేపు చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం నిన్న అర్ధరాత్రి ఈ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన పూర్తిపాఠం ఇది.

మార్షల్ టిటో ఢిల్లీ ఆగమనాన్ని పురస్కరించుకొని ప్రధాని నెహ్రూ అతనితో పరస్పరాభిప్రాయాలు అనేక సమస్యలపై చర్చలు జరిపారు.

ఉభయులూ మూడుపొద్దు చర్చలు జరిపారు. ఈ చర్చలు అనేక గంటలు పొడుగునా సాగాయి. యుగోస్లావియా అనేక యూరోపులోని ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులపైనకూడా చర్చలు జరిగాయి. మార్షల్ టిటో ఇటీవల తన పర్యటన సందర్భంలో సందర్శించిన దేశాలను గురించి తన అభిప్రాయాలను స్పష్టంగా వివరించారు.

ఉభయులూ సంతృప్తి పొందిన సద్భావ వాతావరణంలో చర్చలు సాగించారు. శాంతిని కాపాడ్డానికీ, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి శాంతియుత పద్ధతులద్వారా, సంప్రతింపులద్వారా పరిష్కరించడానికి శాయశక్తులా పాటుపడతామని ఉభయులూ దృఢంగా ప్రకటించారు.

అణ్వాయుధ పరీక్షలను నిలిపివేయడానికి ఇప్పటికే చేపట్టబడుతున్న చర్చలు త్వరలో విజయవంతం కావలసిన ఉభయులూ ఆశాభావం వెలిబుచ్చారు.

భారత-యుగోస్లావియా సంబంధాలు అన్నిరంగాలలోనూ నిరంతరం పెంపొందుతుండడాన్ని చూసి ఉభయులూ సంతృప్తి వెల్లడించారు. ఇకపైనా బలపడగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

మార్షల్ టిటో భారతదేశాన్ని సందర్శించినందుకు ప్రధాని నెహ్రూ సంతోషం వ్యక్తపరచారు. మార్షల్ టిటో తమకు ఘనస్వాగతం ఇచ్చిన భారతప్రజలకూ ప్రభుత్వానికీ కృతజ్ఞత అంకితం చేశారు.

సైనిక విన్యాసం

ప్రధాని నెహ్రూ, మార్షల్ టిటోలు నిన్న ఇక్కడ సైనిక విన్యాసాలను తిలకించారు. ఆనందరంగంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ భారత శేష శాంతిసేనయే కాని దురాక్రమణ సేన కాదన్నారు.

భారత సైనికులు "మార్షల్ టిటోకై" అనే నినాదాలతో విన్యాసాలు జరిపారు.

నిన్న సాయంత్రం మార్షల్ టిటో భారత ప్రదర్శనాన్ని సందర్శించారు. భారతాభ్యుదయాన్ని తిలకించే పటాలను ఆయన ఆసక్తితో తిలకించారు. ఒక రక్షణ భారత టీని సేవించారు. ఆయన కోళ్ళ ప్రదర్శనంలో అడుగు పెట్టగానే ఒక తెల్లకోడి కొక్కరొకో అని స్వాగతం ఇచ్చింది.

కేంద్ర ఆరోగ్య సంస్థ సమావేశాలు ఢిల్లీలో ప్రారంభమయ్యాయి.

తూర్పు జర్మనీ నిపుణులు

కరాచీ, జనవరి 15

పంజాబులో జలమయమైన ప్రాంతాలనుంచి నీటిని ఓడ్చి పొలాలు పండించుటకు తూర్పుజర్మనీ ప్రభుత్వం ఒక నిపుణుని పంపింది. పంజాబు ప్రభుత్వానికి ఎంతకాలం అవసరం వుంటే అంతకాలంవరకూ ఆ నిపుణుని సేవలు పొందవచ్చునని నేడు తూర్పు జర్మనీ ప్రధాని ఓటో గ్రోట్వాల్ పంజాబు ఇరిగేషన్ మంత్రి గ్యాన్ సింగ్ కారేవాలతో చెప్పారు. ఈ నిపుణుని సలహాలవల్ల తమకు చాలా మేలు కలుగుతుందని కారేవాలా గ్రోట్వాల్‌తో చెప్పారు.

రిక్షా సమ్మెపై ప్ర. సో. పార్టీ ప్రకటన

విజయవాడ, జనవరి 15

విజయవాడలో నెల రోజులుగా జరుగుతున్న రిక్షా సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం యింతవరకు ఎట్టి నిర్దిష్టచర్యలు తీసుకోకపోగా అకస్మాత్తుగా అరెస్టులు సాగించడం, 144 సెక్షన్ విధించడం కర్కశమైనదని తట్టణ్రతలూ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి కొండలరావుగారు ఒక ప్రకటన చేశారు. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలనీ అభిప్రాయపడ్డారు. సమస్యకు పరిష్కరించాలనీ కోరారు.

చైనాలో ప్రజా కమ్యూన్ల వ్యవస్థ

పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు నంబూద్రిపాద్ జవాబులు

తిరువనంతపురం, జనవరి 15

"చైనాలో వెలువడిన పద్ధతిలో ప్రజాకమ్యూన్లను భారతదేశంలో కూడా ప్రవేశపెట్టడం సాధ్యపడుతుందని నేనుకోవడం లేదు. రెండు దేశాల్లోని పరిస్థితులు వేరువేరుగా వుండటమే ఇందుకు కారణం" అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా వెలువరించారు.

చైనాలోని ప్రజాకమ్యూన్ల వ్యవస్థను స్వయంగా పరిశీలించనందున దానిపై ఎలాంటి అభిప్రాయాన్ని తాను ప్రస్తుతం వెలిబుచ్చే స్థితిలో లేనని శ్రీ నంబూద్రిపాద్ మరొక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

"అయితే పత్రికల్లోనూ, కొన్ని పార్టీపత్రికల్లోనూ వచ్చిన వార్తలనుబట్టి చైనాలోని ప్రజా కమ్యూన్లు బాగా పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఆ కమ్యూన్ల పద్ధతిలో ఎలాంటిమార్పులు లేకుండా యథాతథంగా మనదేశ పరిస్థితులకు వర్తింపచేయడం సాధ్యమని నేనుకోను. ఉభయదేశాల్లోని పరిస్థితుల్లో మార్పు వుండటమే దీనికి కారణం.

శిఖరాగ్ర సమావేశం

తప్పక జరిగి తీరుతుందని మికోయాన్ విశ్వాసం

బర్లిన్, జనవరి 15

శిఖరాగ్ర సమావేశం జరగడం చాలా అవసరమని సోవియట్ ఉప ప్రధాని అనస్తాస్ మికోయాన్ నేడిక్కడ న్యూయార్క్ నగరంలోని విలాస ప్రధాన కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. "ఈ శిఖరాగ్ర సమావేశం తప్పకుండా జరిగి తీరుతుంది" నిజానికి అయన గట్టిగా చెప్పారు.

జర్మనీ సమస్యను గురించి మంగళవారం అమెరికా విదేశాంగ మంత్రి డెల్లెస్ చేసిన ప్రకటన "అసక్తి జనకంగా" ఉన్నదని మికోయాన్ అన్నారు. "అయితే జర్మనీని గురించి సోవియట్ చేసిన ప్రతిపాదనలకు ప్రత్యామ్నాయంగా డెల్లెస్ నిర్మాణాత్మక సూచనలేమీ చేయలేదు" అని విమర్శించారు.

"జర్మనీని గురించి సోవియట్ చేసిన ప్రతిపాదనలు చాలా చక్కనివని నా అభిప్రాయం. ఇంకవరకుఎత్తయినవి కూడా అంతకన్నా మంచివిగానలేవి చేయలేదు" అని మికోయాన్ అన్నారు.

శిఖరాగ్ర సమావేశం గురించి చెబుతూ, ఈ సమావేశం రెండు మూడు అగ్రరాజ్యాల మధ్య మాత్రమే జరిగితే జరగవచ్చునని, అయితే ఈ సమావేశాన్ని విధంగా పరిమితం చేయడం సోవియట్ అభిమతం కాదని మికోయాన్ వివరించారు.

"అనేక రాజ్యాలకు సంబంధించిన విషయాలను ఏవో రెండు అగ్రరాజ్యాల ప్రభుత్వాలు సమావేశమై పరిష్కరించ బూనుకోవడం మూడ నమ్మకంలేదు. అమెరికాను కాని మిత్రదేశాల నుండి వేరుచేయాలనిగాని, వాటి మధ్య తగవులు పెట్టాలనిగాని, సోవియట్ ఎంతమాత్రమూ అనుకోవడం లేదు. అనేకవిధంగా మమ్మల్ని మా మిత్రదేశాల నుండి వేరుచేయాలని ఎవరైనా ప్రయత్నిస్తే, అ ప్రయత్నాలేంత మాత్రమూ సాగవు.

"అన్నిదేశాల మధ్య న్యాయమైన సంబంధాలు అందాలనేదే మా అభిప్రాయం."

ప్రధానాంశం

"ఇంతమాత్రంచేత, పరస్పరం ఆసక్తికల సమస్యలను గురించి రెండు మూడు అగ్రరాజ్యాల ప్రభుత్వాలు సమావేశమయి చర్చించడానికి అవకాశాలుండవని దీని అర్థంకాదు.

"ప్రధాన మయిన విషయం ఏమంటే - ఉద్రిక్తతలనుతగ్గించడమూ, వివిధ దేశాల మధ్య పరస్పర సంబంధాలను మెరుగుపరచడమూ తమంప్రతింపుల లక్ష్యంగా ఉండాలేగాని, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని మరింత తీవ్రం చేయడం మాత్రం కాకూడదు. ఇదే ప్రధానం" అని మికోయాన్ నిర్మొహమాటంగా చెప్పారు.

పత్రికాగోష్ఠిలో ప్రేక్షకులుగా ఐదాన ప్రతినిధులు

విదేశ పత్రికా విలేకరుల సంఘంవారి కోరికపైన మికోయాన్ ఈ పత్రికాగోష్ఠి ఏర్పాటుచేశారు. విదేశాలలోని వివిధదేశాల ప్రతినిధివర్గ సభ్యులుకూడా ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

ప్రపంచంలోని అన్నిదేశాలకు చెందిన పత్రికా విలేకరులు అడుగుతూ వచ్చిన ప్రశ్నలకు మికోయాన్ వెంటవెంటనే, తడుముకోకుండా సమాధానాలిచ్చారు.

శిఖరాగ్ర సమావేశం గురించి ప్రశ్నోత్తరాల సందర్భంలో, ఒక విలేకరి (మిగతా 4 వ పేజీలో)

25 సంవత్సరముల తరువాత దేశమునకు ఘనమైన సేవ జరుపుచున్నట్టి



నోబుల్ వారి వాసన లేని రంగులు ప్రకాశవంతమగు శాశ్వతంగా నిలుపుంటే పెయింటులు

నోబుల్ పెయింట్ అండ్ వార్నిష్ కం. ప్రైవేట్ లిమిటెడ్
సోల్ ఎజెంట్లు
బాస్ ప్లేయింగ్ అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి 1

ప్రతీచోటికీ
నోబుల్ పెయింటు
గుండు

సోల్ ఎజెంట్లు:
మెస్సర్స్ శ్రీ రామా కార్పొరేషన్
10/218 మెయిన్ రోడ్ పో బా నెం 21 రాజమండ్రి
బ్రాంచి: 10-1 సామారంగంవారి పో బా నెం 5 విజయవాడ 1

ప్రభుత్వరంగాన్ని బలపరచడానికి ఏ ఐ టి యు సి సంకల్పం

జనరల్ కౌన్సిల్ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగే వివరణ

బెంగుళూరు, జనవరి 15

ప్రైవేటు రంగం దాడినుంచి ప్రభుత్వరంగాన్ని కాపాడుతామని నేడిక్కడ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిలు సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగే ప్రస్తుత సమస్యలపట్ల ఏ ఐ టి యు సి వైఖరిని వివరిస్తూ పేర్కొన్నారు.

ఈ సమావేశానికి శ్రీ ఎస్ ఎస్ యూసుఫ్ అధ్యక్షత వహించారు. ఇది మూడు రోజులపాటు జరుగుతుంది. నేటి సమావేశ విశేషాలను సంగ్రహంగా పత్రికలకు విడుదల చేశారు.

శ్రీ డాంగే సభకారికి నివేదికను సమర్పిస్తూ ప్రస్తుత సమస్యల పట్ల ఏ ఐ టి యు సి వైఖరిని ఇలా వివరించారు.

ప్రైవేటు రంగం జాతీయం చేయడం, ఇంజనీరింగ్, మూడు, మందులు కలిగిన భారీపరిశ్రమలకు ప్రాముఖ్యం ఎవ్వాలని కోరడం, ఎగుమతి, దిగుమతి వాణిజ్యంలో అవినీతిని, ఈ విషయంలో మంత్రులు పాల్గొన్న పాత్రనూఖండిస్తూ ఆహారధాన్యాలపై వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్న నిర్ణయాన్ని బలపరుస్తూ కమతాలకు గరిష్ట పరిమితిని ఏర్పరచాలనీ, సహకార సంఘాలను పెంపొందించాలనీ చేసిన ప్రతిపాదనలను కూడా బలపరుస్తూ.

ఫ్యాక్టరీలలో పని నిర్వహణలో సంఘర్షణకే కమిటీలకు ఎక్కువ అధికారాలు కావాలి జీతాలను విగడట్టడాన్ని అంగీకరించడం.

అంతకుముందు సభకారి కార్మిక శాఖామంత్రులైన శ్రీ చక్రవర్తి, పెట్టిమూర్, ఎస్ పి కాలేల మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

కార్యవర్గం నియమించిన అధ్యక్షులు సంతోషంగా సమావేశ 50 కార్మిక సంఘాలను ఎ ఐ టి యు సి కి అనుబంధించడానికి అనుమతించారు. దీని వల్ల ఎ ఐ టి యు సి సభ్యుల సంఖ్య 15 లక్షల పెరిగింది.

శ్రీ డాంగే ప్రశ్నలకు సమాధానం చెప్తూ హిందూస్తాన్ యంత్ర పరికర కర్మాగారాన్ని సందర్శించారు. ఒకగంట పేపు ఫ్యాక్టరీ అంతటా కలియతిరిగి చూశారు.

ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తుల్లా శ్రీ డాంగేకి ఒక చిట్టి లేఖను బహూకరించారు.

టాగూరు బెర్లిన్ ప్రసంగం రికార్డు

న్యూఢిల్లీ, జనవరి 15

1921 లో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు బెర్లిన్ విశ్వవిద్యాలయంలో చేసిన ప్రసంగం "టేపురికార్డు"ను నేడు తూర్పుజర్మనీ ప్రధాని డాక్టర్ గ్రోట్వాల్ ప్రధాని నెహ్రూకు బహూకరించారు.

టాగూరు ప్రసంగం 1921 లో రికార్డు చేయబడింది. అయితే ఆ రికార్డు గత ప్రపంచ యుద్ధంలో కనిపించకుండా పోయింది. ఆ తరువాత తూర్పు జర్మనీలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన తరువాత అత్యంత సమర్థులైన నిపుణులచేత దానిని పరిశీలించి టాగూరు మాటలను మరల రికార్డుకు మార్చించారు.

చైనా పారిశ్రామికాభివృద్ధి

ఐక్ విచిత్ర వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 15

చైనాను ఒక బలవత్తరమయిన పారిశ్రామిక దేశంగా రూపొందించేందుకు అవసరం కాయకలు కృషి నిర్బంధం చేయడమన్నారనేది సత్యం కాదని ఐసెన్ హోవర్ జాతీయ పత్రికా విలేకరులకు సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

"తీరా అర్థం, ఈ మధ్యనుంచో చైనా నాకు పెద్ద సైనికశక్తిగా తయారుచేయడం మొదలుపెట్టిన్నట్టు" అని వ్యాఖ్యానించారు.

"స్వేచ్ఛ రాజ్యాల"కు మధ్యనుండు చైనా యే సోవియట్ కన్న ఎక్కువ ప్రమాదకరం అవుతుందని అనుకుంటున్నారా అని అడిగిన ప్రశ్నకు కాయన సైనికంగా జవాబు చెప్పారు. అనిశ్చితం ఇప్పుడేమీ చెప్పలేదనికూడా ఆయన అన్నారు.

"కేవలం పారిశ్రామికంచేసే కార్యక్రమాన్ని చైనా నాయకులు తమ సర్వశక్తులతోనూ కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ నూతన కార్యవర్గం

కలకత్తా, జనవరి 14

ఇటీవల ఉదయపూర్‌లో జరిగిన అఖిలభారత విద్యార్థి మహాసభలో నిలుచు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు వి యస్ నాటియాల్, (యు ఎ) ఉపాధ్యక్షులు సుమేర్ సింగ్, (రాజస్థాన్) సుధాంశు చౌదరి, (బెంగాల్) చంద్రప్పన్, ప్రధాన కార్యదర్శి హిరేన్ దాస్ గుప్త, కార్యదర్శులు సుశీల్ సేన్ గుప్త, (బెంగాల్) జితేంద్రశర్మ, (ఢిల్లీ) జి వి రావు, (ఆంధ్ర) రమేశ్‌చంద్ర పాండా (ఒరిస్సా) వీరితో సహా మొత్తం 27 మందితో నూతన కమిటీ ఎన్నికలో ఐదింది.

విశాలాంధ్ర
శనివారం 17-1-59

విద్యావిధానం

విద్యార్థుల్లో శిక్షణా రాహిత్యం, ఆరాచకం పెరిగిందని ప్రభుత్వాధినేతలు, పెద్దలనేకులు పదేపదే చెబుతూండగా వింటున్నాం కొందరు పెద్దబాధ్యులైనవారు కూడా ఈ అధిక సంఖ్యాకులు అలాగే తయారవుతున్నారంటే వ్యక్తులపై నేరం మోపితే ప్రయోజనంలేదు విద్యార్థి లోకాన్నంతా నిందించినా ఉపయోగం శూన్యం మూలాన్ని పెకలించకుండా పైపై మందిస్తే వ్యాధి కుదరదు

కేంద్ర విద్యాశాఖా మంత్రి డాక్టర్ శ్రీమాలి మద్రాసులో ఉపన్యసిస్తూ ఉన్నత విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల్లో నూటికి 52 మంది వరకు తప్పుతున్నారని చెప్పడంతారు కనుక ప్రభుత్వం ఖర్చు పెరుగుతున్న మొత్తంలో సగంమంది బ్రతుకులంటి "అనర్హులు" కొరకు వృథా అవుతున్నదని తేల్చారు ఇకముందు విద్యార్థుల సంఖ్యనుగాక గుణాన్ని అభివృద్ధి చేయడానికి సంకల్పించాలని ప్రబోధించారు

ఉన్నత విద్యా విధానానికి గాని, అసలు విద్యా విధానానికేగాని మనం ఖర్చు పెడుతున్నది ఇప్పుడు ఎక్కువగాను లిడ్డలందరూ విద్యార్థులవ్వడమూ లేదు ఉన్నత విద్య కోసం కు 27 కోట్లు ఖర్చు చేయడానికి తలపెట్టిన కేంద్ర ప్రభుత్వం అటుకులో 9 కోట్లు కత్తిరించింది రాజ్యాంగ చట్టం 1960 నాటికి 6 – 14 సంవత్సరాల లోపు పిల్లలకు చదువుకునే వారై యుండాలని ఆదేశించగా అ ఆదేశాన్ని అమలు జరపలేక పోయామనీ, మూడవ ప్రణాళిక ఆఖరుకు 6 – 11 సంవత్సరాల పిల్లలనైనా మాత్రమే పాఠశాలలకు పంపగలమనే పరిమిత లక్ష్యానికి వచ్చామనీ డాక్టర్ శ్రీ మాలీగారే చెబుతున్నారు

మరొకవైపు అనుభవంలో చూచినా ఆంధ్ర ప్రాంతంలో ఏ రెండుమూడింటిలోనో మినహా మిగతా శతశాతాలన్నింటా యీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని తెలుస్తోంది ఇదుకు రాష్ట్రాలిక కారణాలూ వున్నాయి ప్రాథమిక కారణాలూ వున్నాయి

స్వాతంత్ర్యం వచ్చి పదకొండు సంవత్సరాలు దాటినా మన విద్యా విధానంలో ప్రాథమికమైన మార్పుల్ని కాంగ్రెసు ప్రభుత్వాలు తీసుకురాలేక పోయాయి అవకాశాలున్న ధనికులైనా విద్యార్థులను చేర్చుటంలోనూ, విశ్వ విద్యాలయాల పరిపాలన కొనసాగించడంలోనూ అనేక క్షుద్రపాత తత్వాలు, అవకతవకలు జరుగుతున్నాయి నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీయూనివర్సిటీ, ప్రీప్రొఫెషనల్ కోర్సులను సహేతుకం స్పష్టమైన పద్ధతిని నిర్వహించకపోవడంచేత విద్యార్థుల్లో నిరుత్సాహం ప్రబలుతోంది

స్కూల్ ఫైనల్ పరీక్ష సరళ బోధనా భాష ప్రాంతీయ భాషగాగా ప్రీయూనివర్సిటీ దశలో ఆంగ్లభాషలో ఎలాగోగా ఇంటర్మీడియేట్ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని తెలుస్తోంది ఇదుకు రాష్ట్రాలిక కారణాలూ వున్నాయి ప్రాథమిక కారణాలూ వున్నాయి

ప్రవేశపెట్టవలసిన బాధ్యతలను యివ్వటికీ ప్రభుత్వమూ, విశ్వ విద్యాలయాలూ నెరవేర్చ పూనుకోవడంలేదు గతంలో ఇంటర్మీడియేట్ కోర్సులో తుది పరీక్షలు రెండు సంవత్సరాల బోధనల అనంతరం వచ్చేవి కాగా ఇప్పుడు ప్రీయూనివర్సిటీ ప్రీ ప్రొఫెషనల్ క్లాసులు రెండింటా రెండు పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు హాజరవడం, భాషయిచ్చిందీ తక్కువకాలపు చదువు మూలంగా ఎక్కువమంది తప్పడం జరుగుతోంది ఇదివరకున్న ఒక పడపోతకు బదులు యిప్పుడు రెండు పడపోతలు జరుగుతున్నాయి

బేసిక్ విద్యావిధానం కూడ విఫలమైనట్లు నిత్యం వింటూనే వున్నాం విద్యతో పాటు వృత్తి విద్యను కూడా గరపడం సూత్రప్రాయంగా మంచిదే కాని నేర్చుకున్న వృత్తి విద్య రాణించుకు రావడానికైనా పనులుండాలిగదా! ఆ అవకాశాలు కొరవైనపుడు ఉత్సాహమూ అభిలాషా సన్నగిల్లుతున్నాయి

చదువుకున్న వారికోసం నిరద్యోగం నానాటా జాస్తి అవుతూనేవున్నది శిక్షితుల్లోనూ నిరుద్యోగుల సంఖ్య నిత్యం పెరుగుతూనేవున్నది విద్యార్థుల్లో నిరుత్సాహం ప్రబలటానికి ఇదొకకారణం ఒనసంఖ్యలో అత్యధిక సంఖ్యాకులుగానున్న కష్టజీవులు ఆర్థిక వసర్లు పెరగక పోయినందున బిడ్డలను చదివించుకోవడమూ అరుదైంతమాత్రంగానే జరుగుతోంది ఇందుకు తోడు మన యువతీ యువకుల్లో తామొక నూతన సమాజాన్ని నిర్మిస్తున్నామనే నూతనోత్సాహం కనపడటంలేదు పోషకవిస్తు సమాజ పురోగమనానికి పూనుకుంటామని పదేపదే చెబుతూన్న పాలకులు ఆచరణలో అటువంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు మన యువతీ యువకులకు నమ్మకం కలగడంలేదు

"మన యువతీ యువకులను తగువిధంగా సమాజం ఉపయోగించుకోలేక పోతున్న" దనే మాట కేంద్రమంత్రి డాక్టరు శ్రీ మాలీ చెప్పవలసిందికాదు దేశ వ్యవహారాలను నిర్వహించమని ప్రజలు కాంగ్రెసుచేత అధికారాన్ని పెట్టారు కాని కాంగ్రెసు పాలకులు సమాజం తరుపున ఆ అధికారాన్ని సద్వినియోగంచేసి యువతీ యువకుల్ని ప్రోత్సహించలేక పోయారు ఇందుకు సమాజాన్ని నిందించి ప్రయోజనంలేదు నవభారతం కంటె నవకనే ఉత్సహించినైనా నవచైనా యువతీ యువకుల్ని ఉత్సాహపరచగలుగుతోంది అద్వితీయమైన విజయాలను వారు సాధించనూగలుగుతున్నారు నవచైనా ప్రభుత్వం యివ్వగలిగిన ఉత్సాహాన్ని స్వతంత్రభారత ప్రభుత్వం ఎందు కివ్వలేక పోతున్నట్లు?

"సాంఘిక వాతావరణానికి మానవుడు ప్రతిబింబం" అని మార్క్సు మహనీయుడు చెప్పాడు విద్యార్థి అందుకు భిన్నంగాదు కనుక విద్యార్థులను యీ దశలో వుంచిన బాధ్యత కాంగ్రెసు పాలకులు మీదే వున్నది

సూనె పరిశ్రమ

హైదరాబాదు, జనవరి 15

గత సంవత్సరం 88 చోట్ల గ్రామీణ సూనె ఉత్పత్తి కేంద్రాలను స్థాపించారు. మొత్తం 14 86,495 రూపాయల సూనెను ఆడి అమ్మారు ఈ కేంద్రాలలో 980 మంది పూర్తిగాను, 884 మంది కొంత కాలంమాత్రం పనిచేశారు

కేంద్రానికి మితి మీరిన అధికారాలు

తగదని కేరళకమ్యూనిస్టుకమిటీకార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ విమర్శ

మధుర, జనవరి 15

రాజ్యాంగ విహితమైన అధికారాలకన్నా ఎక్కువ అధికారాలను చేపట్టాలనే ధోరణి కేంద్రంలో కనపిస్తున్నది ప్రజాస్వామిక వాదులంతా ఈ ధోరణిని అరికట్టాలని కేరళ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ నేటి రాత్రి ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగములో వాడం పరిశ్రమలు పరిశ్రమలను స్థాపించ సంకల్పించినది కాని కేంద్రం అదుపు ఆధ్యంతరం చెపుతూన్నది అలాగే ప్రయివేటు రంగములోని పరిశ్రమల్లో కేంద్ర ప్రభుత్వం వాటా దారుగా చేరడానికి కూడా ఆధ్యంతరం పెడుతున్నది కేంద్ర రాష్ట్రాల పారిశ్రామికరంగా పెరిగాలంటే కేంద్రం ఆధ్యంతరాలను ఉపసంహరించుకోవలసి వుంటుంది అని శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు

కేంద్ర ఆహార సమస్యను ప్రస్తావించి కేంద్రంలో హోటల పరిశ్రమకల్లు యజమానులతో కలిసి పోరాటం లభిస్తున్నది అందుకని కేరళ కనీస ఆహార ధాన్యాలను సరఫరా చేసే విధి కేంద్రంపై నున్నది అని ఆయన అన్నారు

ప్రజాసోషలిస్టుపార్టీ పాలు మొదలు పెట్టిన ఆహార సత్యాగ్రహం ప్రజాస్వామ్య వ్యతిరేకంగా వున్నదని ఆయన అన్నారు ఆహార సమస్య పరిష్కారానికి కేరళ ప్రభుత్వం అభిప్రాయ కమిటీలను నియమించింది ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు త్రిశ్శూరు పట్టణంలో తమ సభలో ఈ ప్రభుత్వానికి అందజేయవచ్చునా? అని ఆయన అన్నారు

కేరళలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఐక్య ప్రతిపక్షాన్ని నిర్మించడానికి కాంగ్రెసువారు చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించి ఈ ప్రయత్నాల ఫలితం కారణంగా సంవరగోళం వ్యాపించడం తప్ప మరొకటి కాదని శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు

జాతీయసమైక్య కార్యక్రమంలో అన్నిపార్టీల సహకారం కావాలని నాగపూర్ కాంగ్రెసులో తీర్మానించారు కాని కేరళ కాంగ్రెసు జాతి మాత్రం కమ్యూనిస్టు లేంచేశారో దాన్ని వ్యతిరేకించాలనే నుద్దేశంతో వున్నట్లు కనిపిస్తున్నది

నాగపూర్ కాంగ్రెసులో భూ సంస్కరణలపై తీర్మానాన్ని ఏకగ్రీవంగానే చేశారు కాని మంత్రి అయోధ్యా కాలాయరు కాంగ్రెసు పాలకులు సమాజం కనీస కార్యక్రమం అని వ్యతిరేకిస్తున్నారు అయితే దేనికి నిరసనగా ఈ తీర్మానాన్ని అయితే జరపకపోవడం అని ఆయన అన్నారు

కాంగ్రెసు పాలకులు సమాజ వాదం అని అంటుంటే కమ్యూనిస్టు కానసభ పక్ష పక్షాలకు ఇతర ప్రభుత్వాలన్నింటికన్న ఎక్కువ కాలం అధికారంలో వుండగలిగిన కమ్యూనిస్టుపార్టీ

కమ్యూనిస్టు పార్టీవారు కేవలం అధికారంలో వుండడంలోనే మంత్రి పదవులలో మాకు స్థానాలను స్వతంత్రులు కివ్వలేదు ఈ స్వతంత్రులు అభ్యుదయవాదులు వీరు ప్రభుత్వంలో లేకపోయినా మరొక పార్టీని బలపరచి పోరు

ఇటీవల అన్నిటిలో జరిగినట్లే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు పాలు ఒక బ్రహ్మాండమైన నేర్పరచుకున్నప్పటికీ ఫలితాలు మాకు విరుద్ధంగా వుండబోవు

ఇప్పుడు కానసభలోనున్న పరిస్థితులలో సంస్కరణలు బిల్లుద్వారా పరిస్థితులను కేంద్రీకరించి ప్రజాపరం చేయాలని ప్రభుత్వ సంకల్పం ఈబిల్లు అమల్లోకి వచ్చినవెంటనే మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయి

రాష్ట్రంలో భద్రతారాహిత్యాన్ని గురించి ప్రతిపక్షాలవారు లేవనెత్తుతున్నారు ప్రజాసోషలిస్టు ఆహార సత్యాగ్రహం ప్రారంభించి మంత్రులు కాలేజీముందు ఎగిరిగిపడుతున్నారు దీనివల్ల భద్రత ఎలాగైనా కొంచెమైనా దెబ్బతిన్నట్లే అని ఒక్క మంత్రులకు మాత్రమే

ప్రజాస్వామ్యం అంటే అడుగడుగునా అడ్డగించాలని కమ్యూనిస్టు ప్రతిపక్షపార్టీవారి అభిప్రాయమైనట్లుంటుంది దీని దుష్పరిణామాన్ని మనమందరం కాలం గ్రహించి గలుగుతాం అని శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు

అపనమ్మకాలకు హేతువైన అమెరికా మొండి వైఖరి

న్యూయార్క్‌లో సోవియట్ ఉపప్రధాని మికోయాన్ ప్రసంగం

న్యూయార్క్, జనవరి 16

అమెరికా తమకేళం చుట్టూ సైనిక కేంద్రాలను నెలకొల్పడంవలన, తమ నిరాయుధీకరణ ప్రతిపాదనలను తిరస్కరించడం వలన అమెరికా సైనిక బ్లాక్ పెరిగిపోయాం దటంవలన, జర్మనీ శాంతిసంధిని తిరస్కరించడం వలన తమ ప్రతిపాదనలను అంగీకరించకపోవడం వలన తమకేళం అమెరికాను నమ్మలేకపోతున్నదని సోవియట్ ఉపప్రధాని మికోయాన్ నేడిక్కడ ఒక సమావేశంలో చెప్పారు

మికోయాన్ అమెరికా పర్యటనలో రెండో పెద్ద సమావేశం అంతకుముందు జరగలేదు కాలిఫోర్నియా గవర్నరు బ్రౌన్ ఆహ్వానం మేరకు ఈ సమావేశం 1100 మంది పత్రికా, వాణిజ్య, ఆర్థిక రంగాలలోని ప్రముఖులు హాజరయ్యారు

ప్రత్యుత్తరపత్రికలలో అమెరికాను సోవియట్ ఎందుకు నమ్మడంలేదో మికోయాన్ స్పష్టంగా చెప్పారు

న్యూయార్క్ ఆర్థిక క్లబ్ వారు చేసిన విందు సందర్భంలో ఈ సమావేశం జరగింది ఈ సందర్భంలో జరిగిన ప్రశ్నలకు మికోయాన్ సమాధానం చెప్తూ ఇలా అన్నారు "మాతో మాట్లాడేటప్పుడు ప్రతిపాదనలు ఉభయ దేశాలమధ్య నున్న హిత సంబంధాలను పెంపొందించేలా వుండాలి కాని సోవియట్ గురించి మాకు ఇంకా అనేక అపోహలు వున్నాయి అపోహలు లేకుండా మీ మీద కూడా మాకు అనేక అపనమ్మకాలున్నాయి" అని అన్నారు ఇంకా ఇలా అన్నారు

"శాంతి సంరక్షణను గురించి కార్యాచరణ కావాలి నిర్దిష్ట అభిప్రాయాలకూడా ఉండాలి సైనిక కేంద్రాలను గురించి చెప్పవలసివస్తే అమెరికా చుట్టూ సోవియట్ ఒక్క సైనిక కేంద్రం కూడ ఏర్పాటు చేయలేదు కాని సోవియట్ చుట్టూ అమెరికా దండగొట్టి సైనిక కేంద్రాలున్నాయి

మా నిరాయుధీకరణ ప్రతిపాదనలను మీ దేశం అంగీకరించడంలేదు అనే సమస్యలో అపనమ్మకం పుట్టుకొస్తోంది

మీ సైనిక బ్లాక్ కూటమిలో పెరిగిపోతున్నది మా ప్రయత్నాలు ఏమాత్రం పెరగటంలేదు జర్మనీ శాంతి సంధి గురించి మా ప్రతిపాదనలను మీరు అంగీకరించలేదు

బెర్లిన్‌లో తమకు సైన్యాలు ఆక్రమణను అంతమొందించాలని, అంతర్జాతీయ అధికారం క్రింద తీసుకురావాలని మేము ప్రతిపాదించాం దానిని కూడ మీరు తిరస్కరించారు ఈ అన్ని కారణాలవల్ల మాకు అమెరికాపై అపనమ్మకం ఏర్పడింది

ఇప్పుడే అపనమ్మకాల పన్నెటికి తొలగించుకోవడానికి అన్ని స్థానాలు కాన్ఫరెన్సులు కలుసుకోవడం కాలం కాదు అయితే అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి అవి కార్యయోగ్యమైన మరకులను కూడా కలుగజేయగలవు

ప్రస్తుతం అమెరికానుండి మా దేశానికి వార్తలు స్వేచ్ఛగా రావటంలేదు నిజమే ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైన తరువాత అమెరికా రేడియో, రష్యాలో విద్రోహ దృశ్యాలను రెచ్చగొట్టడానికి ప్రారంభించింది అందుచేత ఆ ప్రసారాలు నిలుపుదలచేయాలని మేము ప్రతిక్రియ చేశాం అమెరికా రేడియోమాత్రమే అమెరికాను గురించి చెప్పడం మొదలు పెడితే, ప్రచ్ఛన్నయుద్ధం తిరిగి మొదలవుతుంది మేము ప్రతిక్రియ చేయకపోతే మా దేశాన్ని అందుకోరకేతనంతో ఉభయులం కృషి చేయాలని నా అభిప్రాయం"

ఆ తరువాత మికోయాన్ ఆర్థిక పరిస్థితుల గురించి మాట్లాడుతూ సోవియట్ రష్యా చాలా గొప్ప ప్రపంచ మార్కెట్లలో పట్టు పులను పెంచుకోవడానికి పట్టుపట్టి ఆర్థికయుద్ధం చేయ దలపెడుతున్నదనే ఆరోపణను ఖండించారు బల్లమీద గుద్ది మాట్లాడుతూ "ఇది ఎన్నటికీ జరగదు" అన్నారు

విదేశాలనుండి సోవియట్ చేసుకొనే దిగుమతులకు డబ్బు చెల్లించే నిమిత్త, కొంత విదేశీమారకం సోవియట్ కు కావాలనీ, ఎక్కువధర రాబడానికి వీలున్నప్పుడు వాటిధరలకు తమ వస్తువులను ఎందుకో విక్రయించేస్తామని మికోయాన్ ప్రశ్నించారు, తదితరంగా ఒకచోటకూడ చెప్పారు

"మీకు ఈ విషయమైన అపనమ్మకాలు అంటే యిక్కడే ఈ సమావేశంలోనే ఒక ఒప్పందం చేసుకోవడం మా వస్తువులకు ఈ దేశంలో ఏధరలైతే వున్నాయో ఆ ధరలకే మా వస్తువులను యిక్కడ విక్రయించేదాం లేదా అంతకన్నా ఎక్కువ ధరలకే విక్రయించేదాం"

"అమెరికాలో అర్థికాభివృద్ధం రాకపూర్వం అసలు యీ గొడవే ఎత్తేవారుకాదు ధరలు తగ్గిపోయాయి ఇందువలన తీవ్రమైన ప్రపంచ ధరలు పడిపోయాయి దీనితో ఆందోళన, ఆందోళనలు ప్రారంభమయ్యాయి జరిగిన దానికి దూరంగావున్న యితరులను తప్పు పట్టడం సూటిగా కనపడేలా సోవియట్ యూనియన్‌పై దీనిని త్రోసివేశారు

ప్రపంచ మార్కెట్‌లో మేము విక్రయించ దలచేయని వస్తువులు కూడా ఉన్నాయి మరి పేటి ధరలు విపరీతంగా పడిపోవడానికి కారణం ఏమిటి? కాగితం, రబ్బరు, తగరం, అల్యూమినియం మొదలైనవాటి విషయంలో ఇలా జరిగింది

కష్టం చేయడంలో మా ఉద్దేశ్యం ఒక్కటే అదే హెచ్చు ధరలకు రాబట్టడం మీకూ అదే జేస్తాను తమ వస్తువులను హెచ్చు ధరలకు అమ్ముకోవడం, తక్కువ ధరలకు ఎగుమతి వస్తువులు కొనడం – ఇదేదా కర్తవ్యం!

శాంతిని గురించి, ఉద్రిక్త తగ్గింపు గురించి సోవియట్ చేసిన నిర్మాణాత్మక సూచన అన్నింటికీ అమెరికా ఎప్పుడు ఒక్కటే మొండి సమాధానం "లేదు లేదు" అని చెప్పింది

మనమిస్తాను కలిసి కృషిచేసి "అవును, అవును" అని అనడానికి ప్రయత్నిద్దాం" అని అనడం ధాటుగా సన్నిహితపరచుకోవాలి"

మికోయాన్ ప్రసంగం సంవర్ధంలో సభికులు అనేకసార్లు హర్షధ్వానాలు చేశారు

పాకిస్తాన్‌కి అమెరికాసహాయం

బాగ్లా విమర్శ

న్యూయార్క్, జనవరి 14

అమెరికా పాకిస్తాన్‌కు సైనిక సహాయం అందివ్వడమంటే, ఆసియా ప్రజాస్వామ్య వ్యవస్థకు చేసినట్టే అని ఏమీ లేదనీ, నియంతృత్వాన్ని బలపరచడంమాత్రమే అని అమెరికాలోని భారతరాయబారి యస్ నికాగ్లా న్యూయార్క్‌లోని ఉన్నత ఆర్థిక క్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు అమెరికాలో ప్రముఖ వ్యాపారస్థులు, పరిశ్రమ యజమానులూ ఈ క్లబ్బు సభ్యులు

అమెరికా అందజేస్తూన్న ఈ సైనిక సహాయం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం సమర్థనకు విరోధం అవుతుందనే వాదనే మీరూ ఏమీ లేదని ఆయన విమర్శించారు

ఈ సమావేశంలో బాగ్లాతోపాటు సోవియట్ ఉపప్రధాని మికోయాన్ ఇదివరలో ఎన్, ప్రత్యేక ఆర్థిక సలహాదారుగా ఉండిన గేబ్రియల్ హెగ్గా కూడా ప్రసంగించారు

బాగ్లా తన ప్రసంగంలో ఇంకా ఈ విధంగా విషయాలు తెలిపారు

పాకిస్తాన్‌కు అమెరికా తమ విధానాలు సైనిక సహాయం చేయడం భారతదేశానికి కొరకు ప్రమాదంగా మేము భావిస్తున్నాము అందుకు కారణం లేకపోలేదు అవసరమయితే భారతదేశంమీద యుద్ధంలేని తీసుకోవాలని పాకిస్తాన్ నాయకులు చెప్పుతూ చెబుతున్నారు కాంతికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఏ దేశోపాదుకరమో అలా ఉండండి అలుకులుగల స్నేహపూర్వక సంబంధాలు, తేడా ప్రజాస్వామ్యానికి తిలోదకాలిచ్చి, కాంతి అంటే ఏ మాత్రమూ అభిమానంలేని పాకిస్తాన్ – మన కాంతిలోనే ఏదో నిర్ణయించుకోండి మనవుకి స్వేచ్ఛ, గౌరవమూ, న్యాయమైనవా శాంతి కలిగించేవా ఎక్కువగా మరి కలిగించేవా లేవు

భారతదేశం పాకిస్తాన్‌లో శాంతికి శాంతభద్రతలకు మంచిగా యుద్ధప్రమాణ ఉద్దేశాలు ఎవరికీ లేవు భారత, పాకిస్తాన్ విధ వక్ర తీరును లేదని మేము గుర్తిస్తున్నాము మా పొరుగుదేశమైన పాకిస్తాన్ కాకుండా, అధికంగా ఉన్నమైన కేంద్రాలలోని మా కోరిక యుద్ధోన్మత్తుల రంకెలు విపరీతమవుతున్నవి పాకిస్తాను నుండేగాని, భారతదేశం నుండి కాదు

భారత – పాకిస్తానుల మధ్య పరస్పర సహకారాలకు ప్రతిబంధకంగా ఉన్నవి రెండు విషయాలు ఒకటి కాశ్మీర్ సమస్య, రెండవది పాకిస్తానులోని అమెరికా సైనిక సహాయం

మొన్న, న్యూయార్క్‌లోని ఎలా అమెరికా అంతర్భాగాలో అలాగే కాశ్మీర్ భారతదేశ అంతర్భాగం నిస్సందేహంగా విషయాలు తెలుసుకోదలచిన వారెవరైనా వారికి అక్కడికి వెళ్ళి ఈ విషయాన్ని తెలుసుకోవచ్చు

భారతదేశ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గురించి వివరించిన మీదట బాగ్లా ఇలా అన్నారు

భారతదేశానికి అమెరికా 'సహాయం' కావాలి అని దేనను సహాయం అనేమాటకు దురదృష్టకర మయిన అర్థాలున్నాయి సహాయం పుచ్చుకోవడం కంటే అడుగకపోవడం సహాయం ఇచ్చేవాడు అధికుడనూ కృతజ్ఞతపడిస్తాడు అందుచేత ఆ మాట కలవని అందుచేత ఉభయ దేశాలమధ్య పరస్పర ఆర్థిక సహకారం అవసరం అంటాను

అమెరికాలో రష్యా ప్రముఖుల పర్యటన

ఇంకా ఎక్కువగా జరగాలని ఐసెన్‌హోవర్

వాషింగ్టన్, జనవరి 15

సోవియట్ దేశంనుండి ముఖ్యులు ఇంకా ఎక్కువగా అమెరికా రావాలని కాను కోరుకున్నానని, ముందు ముందు ఈ పని జరగాలనే అధ్యక్షులు ఐసెన్‌హోవర్ నిన్న జాతీయ పత్రికా సభలో ప్రసంగిస్తూ అన్నారు

మికోయాన్ ఇప్పుడు అమెరికా ఎందుకు తచ్చాడుతుంటున్నారని అడిగిన ప్రశ్నకు సైనికంగా జవాబు చెబుతూ, అమెరికా, సోవియట్ మధ్య ప్రముఖుల రాకపోకలు ఎక్కువగా జరగాలని కాను నిజము మాటిం చారని అన్నారు.

అమెరికా హామీలు అవసరం

సోవియటుకేమీ లేదని మాస్కో రేడియో

లండన్, జనవరి 15

విశ్వ నిర్మాణ సమస్య సోవియటుకు దురాక్రమణ భయం ఏమీ లేకుండా అవసరమయిన హామీలు ఇవ్వడానికి అమెరికా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఐసెన్‌హోవర్ నిన్న చేసిన ప్రకటనను మాస్కో రేడియో విమర్శించింది

"ఇలాంటి హామీలు అవసరం సోవియట్ కేమీ లేదు దురాక్రమణ నుండి అమెరికా నుండి శక్తి సోవియటుకు పూర్తిగావుంది" అని మాస్కో రేడియో ప్రకటించింది.

చంద్రలోకానికి ప్రయాణాల్లు

మరొక శతాబ్దంలో సర్వ సాధారణవిషయంకాగలవని సోవియట్ శాస్త్రజ్ఞులు

మాస్కో, జనవరి 14

మరొక నూట సంవత్సరాలలో చంద్రలోకానికి విమానయానం సర్వ సాధారణ విషయమవుతుందని సోవియట్ శాస్త్రవేత్తలలో ప్రముఖులు పేర్కొనగల 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది

ప్రముఖ సోవియట్ శాస్త్రవేత్తలు 29 మంది విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలను గురించి వ్యాసాలు రాశారు అవ్యాసాలను 'టాస్' ప్రచురించింది

మరొక ఇవ్వడేనా నిరపాయ మనుకోవాలంటే పుట్టకపు పు (కాస్మోస్) కూడా మండుతుందు అలా నిరపాయం కాగలదని ఒకశాస్త్రవేత్త తన వ్యాసంలో రాశారు

అమెరికా ప్రస్తుతం రోజుకు ఆరేడుమంది గంటలు నిద్ర అవసరమవుతూ వుంది. ముందుముందు రోజుకి ఒకటి రెండు గంటల నిద్ర మాత్రమే మనిషికి సరిపోగలదని తన వ్యాసాలలో మరొక విషయం

21 వ శతాబ్దం ప్రారంభంలో మానవుడు రేడియో చేతన శాస్త్రజ్ఞుల ద్వారా బృహస్పతి, శని, ఇంద్ర, యురేనస్ గ్రహాలతో సంపర్కం ప్రారంభిస్తగలదని విజ్ఞానశాస్త్ర విషయాల నిపుణుడు యూరిపెట్రోవిచ్ తన వ్యాసంలో రాశారు అతనన్నారు ఇంకా ఇలా అన్నారు

"21 వ శతాబ్దంలో చంద్రలోకం మీదకు మనిషి పంపబడుతుంది "అక్కడి వాతావరణ పరిస్థితులను మనుషులు తమ యోగ్యతకు తగ్గట్టుగా మార్చుకోగలరు"

ఈ శాస్త్రజ్ఞులు జరగగల మహత్తర అభివృద్ధి గురించి ప్రొఫెసర్ సైరోల్ అభిప్రాయపడ్డారు కొంతకాలంలో కొంతకాలంలో కొంత అ చేతిలోనుండి తప్పిపోయినప్పటికీ తన చేతిలో ఉండగలదని అభివర్ణించారు అనగా ఇప్పుడు ఇంకా ఇలా అన్నారు

"ఇప్పుడు మనకు అర్థమవుతోంది ఇదివరకు ఎప్పుడూ ఎరుగని ఇంధనాలు ఉపయోగించి ఇంధనాలు ఉపయోగించి ఇంధనాలు ఉపయోగించి

నూజివీడు, జనవరి 18

శ్రీ సీతారామరావు కుటీర్తన కాముకోటి వాణిజ్యోత్సవ సందర్భాలు కరపత్రాలు "సత్యాధ సత్యజాతాయుంగాక మూ బాలు" గ్రంథాన్ని శ్రీ జుం ఆర్ అప్పారావుగారికి స్వీకరించారు

రేడియో

ఆదివారం, జనవరి 18

విజయవాడ

ఉదయం 6 30 సుభోదయం 6-40 భక్తిరంజని 7-0 వార్తా 7-15 అమరజీవి, మధ్యాహ్నం 1 0 వాద్యగోష్ఠి (మద్రాస్ నుండి రికా), 1 30 వైశంపాయన, 1 40 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ 1 50 వార్తా 2 0 అలిఖితసంగీతం 2 10 'ఆటవెలదులు' (మద్రాస్ నుండి రికా) సాయంత్రం 6 0 స్థానిక ప్రసారములు, 6 15 గ్రామస్థులకు, 7 0 వార్తా, 7-15 గ్రామస్థులకు 7 31 హైదరాబాద్‌నుండి రికా 7 40 ఎన్ టి రామారావు, 9 30 ఆంధ్రకవులు జానపదగీతాలు, 10 0 భక్తిరంజని, 10-30 సమాప్తి

హైదరాబాద్ (బి)

ఉదయం 6 0 సుప్రభాత్ 9 0 కయోలిన్, మధ్యాహ్నం 12-30 ఫిల్మ్‌గీత్, 2 10 శాస్త్రీయ సంగీతం సాయంత్రం 6 15 గ్రామస్థులకు 7-0 వార్తా 7 15 గ్రామస్థులకు, 7-30 రేడియో జార్జాజాహిని 9-15 కథాలు, హాకీ, 9 30 సుగమ సంగీత 10 30 సమాప్తి

దక్షిణ రైల్వే

1880 ఇండియన్ రైల్వేస్ చట్టం IX యొక్క సెక్షన్స్ 55 & 56 క్రింద వేలం ప్రకటన

ఈ క్రింద చూపిన డెలివరీ తీసుకోబడని సరుకులను 27-1-1959 ఉదయం గం 11 లకు పార్టీకి డెలివరీ కలుగజేయబోయిన తేదీన బహిరంగ వేలంలో అమ్మబడును. ఆసక్తికలవారు సదరు సరుకులను చూడదలచినట్లయితే మోటర్ గేజ్ గూడ్సు షెడ్‌లోనున్న సదరు సరుకుల యొక్క గుంపెడ్డలను తమకు తృప్తికలుగునట్లు చూసుకోవచ్చును. అయితే మా చుట్టుపక్కలందు గాని ఏర్పాట్లకు అధికారము గల్గియున్న వివరణకొరకు స్టేషన్ మాస్టరుకు వెంటనే వ్రాయగలరు.

తారీఖు 1 మార్చిలోపుండి విజయవాడకు 18—7—57 తేదీన వచ్చిన 148 బిల్లు ప్రకారం బుక్ చేయబడిన ఒక వాగన్ స్టాప్స్ 17 7 57 నుండి డెలివరీ తీసుకోబడలేదు

2 పాట మనిషిన తర్వాత పాట పాట మొత్తమును చెల్లించుటకుగాని, సరుకుల డెలివరీ తీసుకోకుండాగాని ఏకారణంతోనైనా సరుకుల విషయాలలోగాని, రూపంలోగాని తప్పు జరిగినట్లయితే ఇదే విధంగా నష్టపరిహారం చెల్లించుటకు వీలుకలదు

3 రైల్వేవారి అభిప్రాయసారం నేరమునకు జాబితా చేయుటకు, రాగ తేయుటకు తేదీ పాటను రద్దు చేయుటకు మరియు రైల్వేవారు నష్టపరిహారం చెల్లించుటకు వీలుకలదు

ఎ కె మూర్తి, సీనియర్ సూపరింటెండెంటు, విజయవాడ, 22 1 1959

పెనుగొండ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం

పెనుగొండ, జనవరి 18

అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం ఈ నెల 9వ తేదీన బుక్కపట్నంలో శ్రీ బత్తిన కాగన్నగారి అధ్యక్షతన జరిగింది

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ తూలపుంట సంజీవులు వ్యవసాయ కార్మిక సంఘ ప్రాధాన్యతను వివరించారు. తరువాత తాలూకా అగ్రనైజింగు కమిటీని 9 మందితో ఎన్నుకొన్నారు. ఇందులో పట్టణపక్కి వర్గపక్షానికి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జనవరి ఆఖరులో 500 సభ్యత్వం చేర్పించవలెనని నిశ్చయించారు

బజారు ధరలు

విజయవాడ, జనవరి 16

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు

నులిమి	పాళ్లా	116 12 0
	మూన	116 0 0
	పవరము	75 4 0
వెండి	100 తులములకు	192 0 0
	తులము	2 0 0

ధాన్యం ధరలు కొత్తవి

24 పెండలు	మ	24 8 0
కందులన్నాలు		22 8 0
12 పెండలు		21 8 0
అక్కర్లు		21 4 0
తమలు		21 8 0
కొబ్బరి		30 8 0

బియ్యం ధరలు కొత్తవి

24 పెండలు	మ	56 0 0
కందన్నాలు		54 0 0
12 పెండలు		52 0 0
అక్కర్లు		51 0 0
తమలు		51 0 0
కొబ్బరి		50 0 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥		47 11 0
కందులు		52 0 0
పచ్చపెసలు 220		90 0 0
పచ్చపెసలు (పెట్టిన) 52/		87 0 0
పెసలు (పశ్చిమ)		66 0 0
పెసలు (కంబాలు)		66 0 0
ఫనిమాలు (26 కంబాలు)		25 0 0
ఉలవలు		35 0 0
అనుపాలు		48 0 0
కందకార (ఉయ్యూరు)		106 0 0
కొబ్బరిపూత తప్పా		40 4 0
పెల్లలి మడుగు		18 0 0
పెల్లం వరుసు 4 4-0		5 8 0
పిల్లి ,, 18/-		24 0 0
పీసలి ,, 1-14 0		2 0 0
తింతరుండు ,, 6-4 0		6 12 0
పప్పులూరు ,,		38 8 0
పేరుగల వరకట్టు 177 పౌ॥		
వద్దయ్యేటు		59 0 0
కోడాద		60 0 0
మూడు మడుగు		16 12 0
,, రేకు 160 పౌనులు		31 8 0
కొబ్బరికాయలు 1000 కొత్త		202 0 0
నంచులు 100		99 0 0
జీలకర్ర ఫార్వర్డు		91 8 0
తవుడు 2 వ పట్టు		10 0 0
తవుడు 3 వ పట్టు		11 8 0

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

యీ క్రింద పదజాబితాలో తనకి సీలు చేయబడిన టెండర్లు, "జనరల్ మేనేజరు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు, ఆంధ్రప్రదేశ్" వారికి 19 9 ఫిబ్రవరి 9 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు తీసుకొనబడి ఆ తేదీనే తెరవబడును

పని పేరు	సుమారు విలువ	ఎర్నెస్టు మైనీ (1% సుమారు విలువ)	పనిపూర్తి గడువు
ఆనంద్‌ఖాని ఏరియాలో 'బి' పైప్రభుత్వాన్నుకి బ్లాకులు (12 యూనిట్లు)	1959 అక్టోబరు రు 96,000	రు 960	నెలాఖరు వరకు

ఎర్నెస్టు మైనీ పనులకొరకు, లేక గవర్నమెంటు సెక్యూరిటీల స్థానాన్ని, మేనేజర్, సింగరేణి కాలరీస్, కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారిదగ్గర డిపాజిటు చేసి రసీదును టెండరుతో జతపరచవలెను. అట్లు జతపర్చని టెండర్లు నిలుపుచేయబడును

విజయముపొందిన టెండరుదారు ఎగ్రిమెంటు కాంట్రాక్టు సంతకము చేయు సమయమందు మరియు విలువలో 1% అదనపు డిపాజిటు చెల్లించవలెను

టెండరు ఫారము, ప్లాన్, స్పెసిఫికేషన్స్, మరియు షెడ్యూళ్ళు సెక్షన్ ఆఫీస్, సైకలాబాద్ హైదరాబాద్ లేక మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ నుండి రోజు 1 కి 5/ అ చెల్లించి పొందవచ్చును

ఏ ఒక్క టెండరునైనను లేక అన్నిటినీగాని స్వీకరించుట లేక కొన్ని భాగములుగాని అంగీకరించుటకు, లేక ఏ కారణము చెప్పకయే త్రోసివేయుటకు జనరల్ మేనేజరుకు అధికారము కలదు

జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P O (A P)

కాంగ్రెసు ప్రభుత్వాల భూసంస్కరణ చట్టాలు

ఆచరణలో నిరుపయోగం అయ్యే ప్రమాదమున్నదని శ్రీ చంద్ర రాజేశ్వరరావు హెచ్చరిక

గాంధ్రప్రదేశ్, జనవరి 18

దేశంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసు కూడ భూసంస్కరణ చట్టాలను గూర్చి తీర్మానాలు చేయక తప్పడంలేదనీ, అయితే "ఆచరణలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ చట్టాలను నిరుపయోగం చేస్తున్నవనీ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు నేడిక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు

సభకు సుమారు 3 వేల మంది ప్రజలు వచ్చారు. కామరాజు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు యీ సభకు అధ్యక్షత వహించారు

శ్రీ రాజేశ్వరరావు తమ ప్రసంగంలో ఇలా అన్నారు

ఈనాడు ప్రపంచము పూర్తిగా మారిపోతోంది. ఎన్నడూ మనం కనీవినీ ఎరగని అద్భుత సంఘటనలు జరుగుతున్నాయి

కొద్ది కాలానికి మానవుడు ఇతర గ్రహాలపై కాలూనుతాడని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇంతగా మారిపోతున్న ప్రపంచంలో మన ఆలోచనలు మారకపోతే నేటం అనేక్షిప్తమనుష్యులు ఎదుర్కొనవలసి వస్తుంది

మన దేశపరంపరను అనుసరించి అభివృద్ధి చేయడానికి అవకాశాలు అన్నాయి అయితే దేశాభివృద్ధికి మొదటిపెట్టు భూసంస్కరణలు

దేశంలో కాంగ్రెసుతోబాటు అన్ని పార్టీలూ భూసంస్కరణలు లేనిదే దేశానికి ముక్తిలేదని అంటున్నాయి. రెండోవైపు యితర ఆదాయాలకు పరిమితిపెట్టడంతో పాదవలో దేనిని పెడదామన్నదే కష్టంగా పడటానికి రంగాలంటి కాంగ్రెసు ముఖ్యులు ప్రయత్నిస్తున్నారు. ఇతర ఆదాయాలకు పరిమితి పెట్టడానికి కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకంగాను అయితే ఎక్కువ వ్యవసాయమే ప్రధానవృత్తి అయిన మన దేశంలో భూసంస్కరణలకు ప్రాధాన్యత యివ్వాలి. ఆదాయాలకుకూడ పరిమితి విధించాలి

అలాగే ధాన్యం ధరలు పెరగాలి అని కొందరంటున్నారు. దానికి కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకమని క్రమేణా ప్రచారం ప్రారంభించాయి. ధరలు ఆహార ధాన్యాలు కొనుక్కోలేని పేద ప్రజానీకానికి అందుబాటులో వుండాలి. అలే సమయంలో ధాన్యం అమ్మే రైతుకు అని నిట్టుబాటుగా ఉండాలి. ఇదీ కమ్యూనిస్టుపార్టీ దృక్పథం. ఆహారధాన్యాల ధరలు పెరగడం వల్ల ఏంజరుగుతుందో చెప్పాలి. ఇటీవల మనకు సంభవించిన కొన్ని సంఘటనలు మనకు గుణపాఠం నేర్పుతున్నాయి. దీనివల్ల అలజడి ఏర్పడే ప్రమాదం వుంది. అందువల్ల రాజకీయపక్షాలు, యిటు కొనుగోలు శక్తి వర్గం కాకుండా, మధ్యదరాతరగతి లాభం పొందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వమే ధాన్యాన్ని కొని నిల్వచేయడం వల్ల ప్రజలకు నిత్యం ధాన్యాన్ని సరఫరా చేయాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది. అందువల్ల చౌకబాటుగా ధాన్యం ధరలు పెంచాలని కమ్యూనిస్టు పార్టీ చెప్పలేదు. ఇది రైతాంగానికి వ్యతిరేకం కూడ అని కమ్యూనిస్టు పార్టీ భావించుకోంది అంతేకాదు, రైతుకు ఎక్కువ పంట పండించడానికి ప్రభుత్వం ప్రోత్సాహించి వారికి అధునిక వ్యవసాయ పద్ధతుల్లో తర్ఫీదునిచ్చి, ఎకరపుల చౌకగా సప్లయిచేసి, వారి వుత్పత్తి పెరగేందుకు మరో మార్గం కల్పించాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతుంది. రైతాంగ ప్రభుత్వం అలాగే చేస్తోంది. కాబట్టి ఎకరానికి 5,000 బస్తాలపైగా పంట పండిస్తున్నారు

అలాంటి మార్గాలద్వారా రైతు ఆదాయాన్ని పెంచటానికి బదులు చౌకబాటుగా ధాన్యంధరలు పెరగాలని నినాదాలు యివ్వటం, రైతు శ్రేయస్సు కోరేవారుమాత్రం కాదని కమ్యూనిస్టుపార్టీ నమ్ముతుంది

అంతేకాదు, పారిశ్రామిక అభివృద్ధి జరిగితే దానివల్ల రైతుకు అధికంగా లాభకరం అనిపూడ కమ్యూనిస్టు పార్టీ భావించుతుంది. ఉదాహరణకు ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ వల్ల చెరకు పండించే రైతుకు మరి పండించే రైతుకన్న ఎక్కువ ఆదాయం కల్గుతుంది కాబట్టి పారిశ్రామిక అభివృద్ధి అయితే రైతుకు కూడ అధికంగా లాభము అందుతుంది. పరిశ్రమలు ఎంత ఎక్కువగా అభివృద్ధి అయితే రైతాంగానికి అంత ఉపయోగము అయితే త్రమల కొనుగోలుశక్తి పెరగనిదే, పరిశ్రమలు అభివృద్ధిరావు. కాబట్టి త్రమల కొనుగోలుశక్తి పెంచడానికి కూడా భూసంస్కరణలు అవసరం

సమిష్టి వ్యవసాయం క్షేత్రాలవల్ల రైతు బాగుగా మారిపోతాడని కూడ ప్రచారం చేస్తున్నారు

సమిష్టి క్షేత్రాలవల్ల రైతులకు ఉపయోగంవుంది. మూడవ ప్రణాళిక ప్రారంభంలో వ్యవసాయం ప్రణాళికలో పెట్టడం, ఎరువుల ఎక్కువగా ఉపయోగించి వుత్పత్తి అధికం చేయటం, తద్వారా రైతుఆదాయాన్ని, వుత్పత్తిని పెంచటం ఇవి సమిష్టి వ్యవసాయక్షేత్రాల ఉద్దేశ్యాలు అయితే ఇవి రైతు యొక్క యిష్టప్రకారమే వచ్చేటట్లయితే వీటిని బలపరుతాం. మార్గం యిష్టప్రకారమే ఏ ప్రభుత్వాలు కూడ ప్రవేశపెట్టలేదు. అయితే యీనాడు ప్రధానసమస్య అనికాదు. భూసంస్కరణల జరగాలి అనేది యీనాడు ప్రధానసమస్య

ఒక ఎన్నికల్లో కమ్యూనిస్టులు మా భూములు లాక్కొంటారు అని చెప్పిన కాంగ్రెసు భూసంస్కరణ చట్టాలు తేక తప్పటం లేదు

కాని అవరణలోమాత్రం కాంగ్రెసు ప్రభుత్వాలు యీ చట్టాలు, భూసంస్కరణలు ప్రజలకు లాభకరమైనవి కాకుండా చేస్తున్నాయి. అందువల్ల యీ ప్రభుత్వాలవల్ల కాకపోయినా రేపు రాబోయే ప్రభుత్వాలయినా యీ చట్టాలు తెచ్చితీరుతాయి. ఎల్లప్పుడూ తప్పక తప్పనే పుంటుందని అనుకోకుండా ప్రజ అని గేరలో నిరూపితమైంది అన్నారు.

అనంతరం గుడివాడ తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బి వి రావుగారు, జిల్లాకార్యదర్శి సభకు యీ గ్రామానికి ఆహ్వానించి దానిని జయప్రదంగా నిర్వహించి నందుకు గ్రామ కమిటీని అభినందించారు

ఉపన్యాసాలనంతరం పాటలోల్లు బాలికలచే పల్నాటియుద్ధం బుర్రకథ రమ్యంగా చెప్పబడింది

చిమ్మపూడి కమ్యూనిస్టుసభ

చిమ్మపుడి, జనవరి 18

ఖమ్మంజిల్లా చిమ్మపూడి గ్రామకమ్యూనిస్టుపార్టీశాఖ శ్రీనాథ పిచ్చిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశ మయింది. తాలూకాకార్యదర్శి సభ్యులు గణపతిభట్లు లక్ష్మీనారాయణగారు, జిల్లాసహాయకార్యదర్శి గారు పాల్గొని ప్రజలకు విలువైన సలహాలను వివరించారు. కాబట్టి పుష్కలపార్టీసభ్యులంతా 4 దళాలుగా ఏర్పడి గ్రామంలో 12 బస్తాల ధాన్యాన్ని వసూలుచేసి కమ్యూనిస్టు పార్టీ నిధికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు

లోడిదల్లంకలో పార్టీనిధి

కైకలూరు, జనవరి 14

కైకలూరు తాలూకా లోడిదల్లంక గ్రామంలో ఈనెల 11 వ తేదీ శ్రీ అట్లూరి పూర్ణరావుపతిరావు, శ్రీ గోపాలరావు లక్ష్మీనారాయణగారల ఆధ్వర్యక్రమలో కలిసి దళంగా తిరిగి ధాన్యం సంగా సూ, భవ సూపంగాను పార్టీ నిధికోసం వసూలు చేశారు. కష్టపడినంతా ఉత్సాహంగా నిధికోసం ఇచ్చారు

ధాన్యంలో కలిసి మొత్తం బాదా కాలు రు 210/, అందులో అక్షరం లోపే రు 168/-, వసూలైంది

హుజూరునగరుతాలూకాలో వ్యాపారపంటలపై అదనపు శిస్తు మాఫీ

హుజూరునగర, జనవరి 18

హుజూరునగర తాలూకాలో ఈ ఏడు వ్యాపారపు పంటలపై అదనపుశిస్తు మాఫీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది

ఈ అదనపు శిస్తు మాఫీకై, పార్టీ విభేదాలు లేకుండా తాలూకాలో అందరూ విస్తృతంగా ఆందోళన చేసిన విషయం పాఠకులకు విదితమే

శిస్తు వసూళ్ళ ప్రారంభంలోనే ఈ ఆందోళన ప్రారంభమయింది. కాని ప్రభుత్వం కదలలేదు. తాలూకా వ్యాప్తంగా ప్రజలు కదలి ఆందోళన చేసిన ఫలితంగా ప్రభుత్వం ఈ శిస్తు మాఫీచేసింది.

ఈ సంవత్సరం తాలూకాలో ప్రధాన పంటయిన వేరుశెనగపంట కొత్తగా పండలేదు. ప్రజలకోర్కెను అనుసరించి ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినందుకు తాలూకా రైతుసంఘం హర్షాన్ని ప్రకటిస్తూ, రైతులనుండి ఇదివరకే వసూలుచేయబడిన ఈ బాకీ శిస్తును వాపసు చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తోంది

ఆంధ్రముస్లిం వక్ఫ్‌బోర్డు

వెంటనే ఏర్పరచాలని వినతి

గుంటూరు, జనవరి 10

తెలంగాణాలోవున్న "వక్ఫ్ బోర్డు"ను వెంటనే రద్దు చేయాలని, ఆంధ్ర ముస్లిం వక్ఫ్‌బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రరాష్ట్ర ముస్లిం వక్ఫ్ కమిటీ సమావేశంలో తీర్మానించారు

గుంటూరులో నేడు జరిగిన 28 వ తేదీన ఈ సమావేశం జరిగింది. జనాబ్ ఎస్ మహబూబ్ అధ్యక్షత వహించారు

ఇతర రాష్ట్రాలలోకంటే మన రాష్ట్రంలో ఇంతకాలము వక్ఫ్ బోర్డు ఏర్పడనందువల్ల వక్ఫ్ ఆస్తులకు తీరని నష్టం జరిగిపోతున్నదని, కొన్ని చోట్ల మేనేజింగ్ వక్ఫ్ ధూమలను తమ స్వంత ఆస్తులుగా అమ్ముకొంటున్నారని తీర్మానంలో పేర్కొన్నారు. అందువల్ల తెలంగాణాలోవున్న వక్ఫ్ బోర్డును వెంటనే రద్దు చేయాలి. ఆంధ్ర ముస్లింవక్ఫ్‌బోర్డును వెంటనే ఏర్పాటుచేయాలని కోరారు

ముస్లిం వక్ఫ్ ఆస్తులను నోటిఫైచేయుటకు ఒక కమిటీని నియమించాలని, అట్టి ఆస్తుల ఆదాయాన్ని ప్రభుత్వం కంట్రోలుచేసి కాపాడాలని కోరారు

హైదరాబాద్ ముస్లిం వక్ఫ్ స్థిర హోదాలను పరిశీలించి, ప్రభుత్వానికి అందచేసిన అడ్వకేట్ హుసేను నివేదికలోని మార్పులను శాస్త్రీయంగా అమలు పరచాలని కోరారు

ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభ జయప్రదం చేసిన ప్రజలకు ఆహ్వానసంఘం కృతజ్ఞత

ఖమ్మం, జనవరి 18

ఖమ్మంలో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభను జయప్రదం చేయడానికి విశేషకృషిలో తోడ్పడిన వారందరికీ, మహాసభ ఆహ్వానసంఘం కృతజ్ఞతలు తెలియజేస్తూ నేడు ఒక ప్రకటన విడుదల

ప్రకటన పూర్తిగా ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభను ఎర్రజండా తోరణాలతో అలంకరించారు. దీనాలుక 31, జనవరి 1, 2, 3 తేదీల్లో బహిరంగ సభలు, వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. కాటిలో ప్రతిరోజూ వేలాది ప్రజలు పాల్గొన్నారు. జనవరి 4 వ తేదీన ఖమ్మం జిల్లా చరిత్రలో నే అపూర్వమైన పూరేగింపు, బహిరంగసభ జరిగాయి. జిల్లాలోని అనేక గ్రామాలనుండి 166 ప్రతినిధులతోను అనేక వేలాది వాలంటీర్ల తోను, వచ్చిన త్రమలతో 4 వ తేదీ పట్టణం కిక్కిరిసిపోయింది

మహాసభకు వచ్చిన ప్రతినిధులకు నివాస, భోజన, సమావేశ సౌకర్యాలు సంతృప్తికరంగా ఏర్పాటు చేయబడ్డాయి

ఇంత జయప్రదంగాను, సంతృప్తికరంగాను మహాసభ జరగడానికి కారణం ఖమ్మంజిల్లా త్రమజీవుల త్యాగశీలత, కర్షక, మధ్యతరగతి, పాలకుల పాలనపై నిరసన చేస్తున్నారు

ప్రతినిధుల నివాస, సమావేశ సౌకర్యాలకోసం తమ ఇళ్లనుగాను, గృహాలను యిచ్చినవారికి, కేంద్రకమిటీ తరఫున నిర్వాహకులకోసం ఎంతో కృషిచేసిన కలవ, ఫణిగిరి, తిరుమలాయపాలెం, కల్లూరు, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, ఖమ్మం, కామేపల్లి, బోనకల్లు, సత్తుపల్లి కార్యకర్తలకు, ఎంతో కృషిచేసిన త్రమజీవులకు, ఇతర ప్రజలకు ఇచ్చినవారికి, లారీలు ఉచితంగా సప్లయిచేసి సహకరించిన వారికి, వంటచెరకు, పాలు, పెరుగు, కూరగాయలు మొదలైన వస్తువులు, కచ్చురు యిచ్చి అనేక రకాల సహకరించిన వారికి, మహాసభ నిర్వహణకు వలంటీర్లుగా త్రమదానం చేసినవారికి, ఎంతో వ్యయప్రయాసలకోర్చి బహిరంగ సభలను, ఊరేగింపును జయప్రదం చేసినవారికి, ఆహ్వాన సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు

రాజకీయ భేదాభిప్రాయాలు అడ్డురాకుండా యావత్తుంది ప్రజలు తమ కర్తవ్యాన్ని నెరవేర్చిన ఫలితంగానే మహాసభ జయప్రదమైంది. కమ్యూనిస్టుపార్టీని ఇలా త్రమపురస్కరంగా ఆదరించి, మహాసభ నిర్వహణకు తోడ్పడినవారికి ఆహ్వానసంఘం ధన్యవాదాలు తెలుపుతున్నది

మహాసభ సమాప్తమైన వసూలయిన రు 5802 ల ఖర్చు వివరాలిచ్చి (జమ నిధులు 8377 50 అ, ప్రతినిధుల దసుం రు 1608 అ, మిగులుపాటును అమ్మకం రు 416 50 వెరసి రు 5402 0)

ఖర్చు ప్రింటింగ్ - స్టేజ్ వగైరా రు 246 28, అలంకరణ - ప్రకారం 560 17, పోస్టేజి 8 61, కమిటీల్లు 67-42, వైద్యానికి వగైరా 645 59 ట్రాన్సిపోర్టింగ్ 98 06, లైటింగ్ వగైరా 680 60, భోజనాలు 90 00, ఆహారం 2669 62, ఇతరములు 68 81, జిల్లా కమ్యూనిస్టుపనికి జమ చేసిన మొత్తం 227 84, మొత్తం 5802 00

వ్యవసాయ కార్మికసంఘ నిధికి శ్రమదానం

పెదవంకిపాడు, జనవరి 12

పామర్రు తాలూకా పెదవంకిపాడు వ్యవసాయ కార్మికుల 58 మంది 6 రోజులు పనిచేసిపోయి, వారి పనులలో 8 రూ॥ లు వరకు సంపాదించి, తమ్మా వచ్చిన రు 72 అ॥ తాలూకా వ్యవసాయకార్మిక నిధికి యిచ్చారు

ఏర్పాటుచేయాలని కోరారు

ముస్లిం వక్ఫ్ ఆస్తులను నోటిఫైచేయుటకు ఒక కమిటీని నియమించాలని, అట్టి ఆస్తుల ఆదాయాన్ని ప్రభుత్వం కంట్రోలుచేసి కాపాడాలని కోరారు

హైదరాబాద్ ముస్లిం వక్ఫ్ స్థిర హోదాలను పరిశీలించి, ప్రభుత్వానికి అందచేసిన అడ్వకేట్ హుసేను నివేదికలోని మార్పులను శాస్త్రీయంగా అమలు పరచాలని కోరారు

కమ్యూనిస్టుపార్టికి పెండ్లి కానుక

పూజాపురగరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యకర్త సభ్యులు శ్రీ అందె సర్వయ్య తన వివాహ సందర్భముతో తాలూకా కమ్యూనిస్టు కమిటీకు 20 కానుకగా సమర్పించారు

రైతుల కొక మంచివార్త

త్వరపడుడు ఆలశించిన ఆశాభంగం!

గుంటూరుకు సమీపమున లాం గ్రామములో ముద్రాణాతి దువ్వపోతుల అమ్మకమునకు సిద్ధముగా నున్నవి వలయువారు వెంటనే వచ్చి చూచుకొని కిరీదు చేయవచ్చును

బేమ్‌రంద్ పండిట్
C/o లాం కాఫీ హోటల్
లాం పోస్టు గుంటూరుజిల్లా

టెండరు నోటీసు

బుద్ధవరం గ్రామ పంచాయతీ ఏరియాలోని బాపట్లగూడెం గ్రామంలోని గ్రంథాలయ భవనమునకు అభివృద్ధి పనులు జరుగుటకై సీలు చేసిన టెండర్లు యీ కింద పంతరం చేసినవారికి ది 31-1-1959 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బుద్ధవరం పంచాయతీ ఆఫీసులో స్వీకరించబడి అదేరోజు 5 గంటలకు తెరవబడును. పని మొత్తం రు 8000/- అ, కిల్లింపు కలిసిన డిపాజిట్టు రు 75-0-0

(సం) ముక్కామలజగదీశ్వరరావు,
ప్రసిడెంట్, గ్రామపంచాయతీ,
బుద్ధవరం, 16 1-1959

టెండరు నోటీసు

పేరకాపురం పంచాయతీ ఆఫీసు నందు తూర్పింద చూపబడిన పనిని పూర్తి చేయుటకుగాను తూర్పింది పంచాయతీ చేసినవారికి ది 27 1 59 తేదీ సమయం 4 గంటలకు టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ సాయంత్రం 5 గంటలకు టెండర్లు తెరవబడును. పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును

(1) గ్రంథిశాల పీఠి అభివృద్ధి మెటలు రోడ్డు వేయుట, ఎస్టిమేటు మొత్తం రు 5930 డిపాజిట్టు రు 5%

బోను నారాయణ,
ప్రెసిడెంటు, ఇన్చార్జి ఆఫ్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ పెర్సన్స్ శాఖ

వెల్లూరు

పనిచేస్తున్న అనుభవి ఆంధ్ర మెట్రిక్ కాలేజీలో హాస్టలు భోజనాల కట్టుటకు

మూపరింటెండెంట్ ఇంజనీరింగారి ఆఫీసులో 12 2-59 వ తారీఖు యల్ యస్ ఫారము లో సీల్డు టెండర్లు తీసికొనబడును

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రు 10 20 వ పై

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది 4-2-59

టెండరు ధరావతు తమకు రు 11000/- అ

మీర్ బషీరుద్దీన్ అహమద్ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
వెల్లూరుసర్కిల్, వెల్లూరు

NOTIFICATION

ANDHRA UNIVERSITY

Admission into Certificate in Librarianship

Applications are invited for admission to the Certificate Course in Librarianship in the Andhra University The course will extend o er a period of 3 months Minimum qualification for admi sion to the Course is Pass in metriculation exam nation of this Univer sity o any other examination accepte l as equi alent thereto with 5 yea s Library experience or Intermediate Pass

The classes will commence from 9 2 59 Appl catio s for admission stating qualificatio s age t hould reach the Pr ncipal University Colleges not l ter th n 26 1 59 accompanied by a bank or treasury chalan or Money order receipt fo R 2/ towards g stration fee Application f rms and other r lated information can be had f om the Librarian, Andhra University Library Waltair

(Sd) K V GOPALASWAMY,
Registrar
University Office Waltair

సభలు సమావేశాలు

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యకర్త సమావేశం నెల్లూరులోని జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 8 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరగును. సమావేశమవక శ్రీ దలపాని వారు పరిశీలకులుగా హాజరవుతారు

ఈ సమావేశానికి సభ్యత్వము పూర్తి చేసి సభ్యత్వ పుస్తకాలు, దబ్బీలు తీసుకొని కార్యకర్త సభ్యులంతా తప్పక రావలసిందిగా జిల్లా రైతు సంఘ కార్యదర్శి కోరుకున్నారు

* * *

ఈ నెల 18 వ తేదీ సంగంజాగర్లమూడి గ్రామంలో జరగవలసిన కార్మికులకు తాలూకా వ్యవసాయ కార్మిక సమస్యలు కారణాలతో వాయిదా వేయబడినది. కనుక ఆ తేదీన సమావేశం లేకుండా వాయిదా వేయబడినదని శ్రీ సుబ్బరాయుడు గారికి తెలుపుతున్నారు.

* * *

ఆంధ్రప్రదేశ్ అస్పృశ్యతా నివారణ ప్రచారకుల శిక్షణ శిబిరం నెల్లూరుజిల్లా తల్లపాడు గాంధీ ఆశ్రమంలో ఫిబ్రవరి 8 నుండి 30 వరకు జరగనుంది

గాంధీజీ మనుమరాలు శ్రీ కనుగాంధి ప్రధానాధ్యాపకులుగా వుంటారు

* * *

శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంఘ కార్యకర్త సమావేశం యీనెల 18వ తేదీన పగలు 12 గంటలకు శ్రీకాకుళంలో జిల్లాకాంగ్రెసుసంఘ కార్యాలయంలో జరగనుంది

* * *

కన్నపరం తాలూకా రైతు కార్యకర్తల సమావేశం ఈనెల 18 వ తేదీ కనల 12 గంటలకు కన్నపరం ఆఫీసులో జరగనుంది

* * *

అవనిగడ్డ తాలూకా తృతీయ యువజనోత్సవం ఈనెల 16 నుండి 20 వరకు అవనిగడ్డ శ్రీ కాశీవిశ్వేశ్వర కాలేజీలో జరగనుంది. ఆటల పోటీలు, పాటల పోటీలు, సినిమా ప్రదర్శనలు వుంటాయి. 20 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రతినిధుల సభ యువజన సంఘ కార్యాలయంలో జరగనుంది

* * *

కైకలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త సమావేశం ఈ నెల 19 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి 20 వ తేదీవరకు కైకలూరులో జరగనుంది

* * *

తిత్తూరుజిల్లా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం ఈనెల 20 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకుండి జిల్లాఆఫీసులో సమావేశమగును

* * *

నెల్లూరుజిల

ఇందిరాగాంధీ

ఆంధ్రలోని ఎ ఐ సి. సి సభ్యుల ప్రతిపాదన

హైదరాబాద్, జనవరి 15

కాంగ్రెసు అధ్యక్షురాలిగా శ్రీమతి ఇందిరాగాంధీ పేరును మైసూరు కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ చెన్నయ్య, మైసూరు కాంగ్రెసు మంత్రి శ్రీ టి సుబ్రమణ్యం, తదితరులు కొందరు ప్రతిపాదించారు

విశ్వావసు నామ సంవత్సర
పాల్గుణమాస పుష్యమాసం
శుద్ధ అష్టమి సా 8-34
అశ్విని రా 11-52

మాస్కో ప్రయాణ సందర్భంలో శ్రీ నంబూద్రిపాద్ పత్రికాగోష్ఠి

వివిధ సమస్యలపై ప్రశ్నలకు జవాబులు

తిరువనంతపురం, జనవరి 15

ఈ నెల 18 వ తేదీన మాస్కోకు బయలుదేరి వెడుతున్న కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ తానుమాస్కోలో సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను, తదితర సోవియట్ కమ్యూనిస్టు నాయకులను కలుసుకొని మాట్లాడగలనని ఆశించుతున్నట్లు తెలియజేశారు

పత్రికాగోష్ఠిలో విలేఖరులు అడిగిన అనేక ప్రశ్నలకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానాలు చెప్పారు

సోవియట్ నాయకులతో ఏయే సమస్యలపై తాను సంభాషణలు జరపగలనో కానిప్పుడేమీ చెప్పలేనని అతడు సన్నారు అయితే ప్రస్తుతం భారతదేశానికి సోవియట్ యూనియన్ హెచ్చుగా యిస్తున్న సహాయం కేరళ రాష్ట్ర అభివృద్ధికి వినియోగించుకోవచ్చునేమో తప్పకుండా అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 21 వ మహాసభలో భారతదేశపు ప్రతినిధిగా పాల్గొనేందుకు వెడుతున్న శ్రీ నంబూద్రిపాద్ ఫిబ్రవరిమధ్యలో స్వదేశానికి తిరిగి రాగలనని ఆశించుతున్నారు కేరళ శాసనసభ సమావేశం ఫిబ్రవరి 21 వ తేదీన ప్రారంభం కాబోతున్నది

తానక్కడ లేనప్పుడు తాను నిర్వహించే మంత్రిత్వశాఖలకు సంబంధించిన కార్యకలాపాలన్నీ పార్టీ ఉపకార్యదర్శి శ్రీ అచ్యుతమీనన్ చూడగలరని శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు

విలేఖరులు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు ఆయన జవాబులు చెప్పుతూ తాను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు కేరళ ముఖ్యమంత్రిగా గాక భారత కమ్యూనిస్టుపార్టీ సీనియర్ ప్రతినిధిగా హాజరవుతున్నానన్నారు "అయితే విదేశాల్లో వున్నప్పుడు కూడా ముఖ్యమంత్రిగానే వుంటాను కాగా ముఖ్యమంత్రిగామాత్రం నేనెలాంటి పని చేయను, అంతే" అని ఆయన అన్నారు

కుశంకలకు జవాబు

భారతదేశంలోని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాస్కోలో జరిగే మహాసభకు కేరళ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు హాజరు కావడాన్ని చూసి కొందరు వెలిబుచ్చుతున్న సందేహాలకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెప్పుతూ ఇలా అన్నారు

"నా విదేశయాత్రను ఏదో కుట్రగా వారు విమర్శించ గలుగుతున్నారో నాకు అర్థంకావడంలేదు వివిధ ఉద్యమాలకు సంబంధించిన కార్యకర్తలు విదేశాలకు ప్రతినిధిబృందాలుగా వెళ్ళడం అనాదిగా వున్న సంప్రదాయమే అలాగే ఒకే దృక్పథాన్ని కలిగివుండి వివిధ దేశాల్లో పనిచేస్తున్న స్వతంత్రసంస్థలున్నాయి ఆ సంస్థలవారు ఒకరి అభిప్రాయాలను, అనుభవాలను మరొకరు తెలుసుకోవడానికి పరస్పరం ప్రతినిధిబృందాలను పంపుకొనే ఆచారం వున్న విషయంకూడా మనందరికీ తెలిసినదే అదేవిధంగా అంతర్జాతీయ సోషలిస్టుపార్టీకి చెందిన అనేక సమావేశాలు, కమిటీ సమావేశాలు ప్రపంచంలోని వివిధ దేశాల్లో జరిగాయి ఆ సమావేశాలకు, కమిటీల సమావేశాలకు సోషలిస్టుపార్టీలు అధికారంలోవున్న దేశాల్లోని మంత్రులు హాజరవడం అందరికీ తెలిసినదే ఈ సాంప్రదాయాన్ని విమర్శించిన ఉదాహరణ నే నింతవరకూ వినలేదు బహుశా విమర్శకుల సృష్టిలో ఇతర పార్టీలకుంటిన్న వామపక్షకమ్యూనిస్టుపార్టీ విషయంలో చెడుగా కూడుకుపోతే ఇలాంటి విమర్శలను, అభ్యంతరాలను కమ్యూనిస్టు పార్టీ ఖచ్చితంగా నిరాకరించుతుంది ఇంతకంటే ఈ సందర్భంలో నేనేమి చెప్పకుండినేమీ లేదు"

మీరు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో పాల్గొని తన్ని నందుకలవ తాని త్రభావం మన కేరళ రాజకీయాలపై ముఖ్యంగా కేరళలో ఏమైనా వుంతగలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ ఇలా జవాబు చెప్పారు

సోవియట్ యూనియన్ పాల్గొంటిన బ్రహ్మాండమైన విజయాలకు అక్కడి కమ్యూనిస్టుపార్టీ కృషియే ప్రధాన కారణమన్న విషయం అందరికీ తెలిసిందే మరి అలాంటి పార్టీ మహాసభకు వెళ్ళి వారి చర్చలు విన్న మాకు నిస్సందేహంగా లాభం పొందితీరుతాము

నాగపూర్ కాంగ్రెసు

త్యక్తసాయుధ సహజీవనానికి నాగపూర్ కాంగ్రెసు మహాసభ చేసిన తీర్మానంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ యిలా అన్నారు

త్యక్తసాయుధ సంస్కరణలు కూడదు అన్న మాదనను నాగపూర్ మహాసభ నిరాకరించింది అయితే త్యక్తసాయుధ సహజీవనంపై చేసిన తీర్మానం లోని వివిధ ప్రతిపాదనలుకూడా చాలావరకు బాగానే వున్నాయి ఆ ప్రతిపాదనలను ఆచరణలో అమలు జరిపితే మేలుకి ఎంతో మేలు చేకూరుతుంది. అయితే అవి అమలు పరచబడతాయా? అమలు పరచినా ఎంతవరకు అమలుపడుతాయన్న దే మేము న్న సమస్య సహజీవన త్యక్తసాయుధ సాధనం కాదని తీర్మానం చేశారు అది మంచిదే దానిని కమ్యూనిస్టులు ఖచ్చితంగా బలపరుస్తారు అయితే ఆచరణలోదీనిని అమలుజరిపేటప్పుడు అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి వాటన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించుకోవలసి వుంటుంది

ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీ నంబూద్రిపాద్ ఓజాలుచుపుతూ తాను విదేశాలకు కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రతినిధిగా వెడుతున్నందున తన ప్రయాణ ఖర్చులను రాష్ట్రప్రభుత్వంగాక కమ్యూనిస్టు పార్టీయే భరించుతుందన్నారు

ఈసారి జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభకు సోవియట్ ప్రతినిధిగా హాజరు కావలసిందిగా మీరు క్రుశ్చేవ్‌ను ఆహ్వానించుకోవాలా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ యిలా చెప్పారు

ప్రపంచంలో వున్న అన్ని కమ్యూనిస్టు పార్టీలను తమ సోదర ప్రతినిధులను పంపవలసిందిగా కోరుతూ ఆహ్వానించడం మామూలుగా వున్న సాంప్రదాయమే సోవియట్ ప్రతినిధిబృందం మా పార్టీ మహాసభకు హాజరైతే సహజంగా మేమెంతగానో సంతోషపడతాం అయితే ప్రతినిధిబృందాన్ని పంపడమూ లేదా అనే నిర్ణయం చేసుకోవలసింది వారు ప్రతినిధిబృందాన్ని పంపడం సౌభాగ్యం కాబోతే శుభాకాంక్షలను తెల్పుతూ వారు సందేశాన్ని పంపిస్తారు

యూడిన్ వ్యాసం

సోవియట్ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త శ్రీ యూడిన్ వ్యాసాన్ని గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నకు కేరళ ముఖ్యమంత్రి జవాబు చెప్పుతూ "పర్దు మార్క్సిస్టు రివ్యూ"లో వ్యాసంప్రాసిన యూడిన్ వైదాలో సోవియట్ రాయబారిగా వున్న యూడిన్ ఒకరేనన్న విషయం కనక గట్టిగా తెలియదన్నారు బహుశా వైదాలో సోవియట్ రాయబారిగావున్న యూడిన్, ఈ వ్యాసకర్త యూడిన్ రెండు వేరు వ్యక్తులు కావచ్చునన్నారు

భారతదేశంలోని అభ్యుదయ శక్తులు - తమ లక్ష్యాలకోసం కలుసుకొంటేకప్పు - ఎప్పుడో ఒకప్పుడు బహుత్రయోగానికి సిద్ధపడవలసిన అవసరం రాకచ్చునని శ్రీ యూడిన్ తన వ్యాసంలో పేర్కొన్న భావంతో మీరు ఏకీభవిస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ యిలా అన్నారు

అమృతసర్ మహాసభలో మా పార్టీ తీసుకొన్న వైఖరి ఏమిటన్నది మాత్రమే మనకు కాకలపింది బహుజన తప్పనిసరిగా బహుత్రయోగానికి సిద్ధపడవలసిన పరిస్థితులను స్వాస్థ్యప్రయోజనాలు గల పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలు సృష్టించడానికి వీలుగాకుండా మనం ప్రజలను సమీకరించగలం కేరళలోని అభ్యుదయ శక్తులన్నింటినీ ఐక్యంచేయగలం అని అమృతసర్ మహాసభలో మా పార్టీ చేసిన తీర్మానం చేర్కొన్నది కాగా చర్చించుకొన్న తరువాతనే మేము నిర్ణయానికొచ్చాం ఇప్పుడు ఆ అవగాహనను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని నేను భావించడంలేదు"

సోవియట్ యూనియన్‌తో పాటు మరికొన్ని దేశాలకు కూడా కార్మికోద్యమ అలోచన గలదా అని ప్రశ్నించగా ఆ విషయం ఇప్పుడేమీ చెప్పలేనని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు బహుశా ఒకటి రెండు రూపు యూనిక్ దేశాలకు ఒకటి రెండు అరబ్ దేశాలకు తాను వెళ్ళకచ్చునన్నారు ఏది ఏమైనా అదంతా తనకుగల వ్యక్తిగతనిబట్టి ఆధారపడి వుండగలదన్నారు

ఆల్జీరియాలో నాయకుల విడుదల

పారిస్, జనవరి 18

ఆల్జీరియాలో జాతీయ నాయకులకు ఫ్రెంచి ప్రభుత్వం జైళ్ళనుండి విడుదలచేసింది సుమారు 7 వేల మంది విడుదలైనారు ఉరిశిక్షలన్నీ రద్దుచేయబడ్డాయి

మెక్సికో కమ్యూనిస్టు పార్టీ 13 వ మహాసభ

మెక్సికో, జనవరి 16

మెక్సికో కమ్యూనిస్టుపార్టీ 18 వ మహాసభ యీ నెల 11 నుండి మొదలై 17 వ తేదీవరకు జరిగనుంది ఈ సందర్భంలో ప్రజాతంత్ర హక్కులకోసం, మెక్సికో జాతీయ స్వాతంత్ర్య పరిరక్షణకోసం పార్టీ జరిపే నిరంతర పోరాటాన్ని బలపరుస్తూ వైఖరి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ మెక్సికోపార్టీకి ఒక సందేశం పంపింది

సామర్లకోట కార్మిక వివాదం

కార్మిక న్యాయస్థానం తీర్పు

హైదరాబాద్, జనవరి 14

సామర్లకోట పెంకుల ఫ్యాక్టరీ కార్మిక వివాదంపై గుంటూరు కార్మిక న్యాయస్థానం తీర్పు యిచ్చింది

తొలగించిన 21 మంది కార్మికులందరినీ తిరిగి తమ పనులలో తీసుకోవాలనీ, కోర్టు ఖర్చులకింద కార్మికసంఘానికి యాజమాన్యం రు 50 లు చెల్లించవలసిందనీ ఈ తీర్పులో ఆదేశించారు

సస్య సంరక్షణ శిక్షణ కేంద్రం

హైదరాబాద్, జనవరి 15

పంటలకు పట్టిపీడిస్తున్న వ్యాధులను తగినవిధంగా అరికట్టే భారతదేశం ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన అవసరమే వుండదనీ పైపెచ్చు ఎగుమతులుకూడా చేసే స్థితిలో ఉంటుందనీ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ రెడ్డి రెడ్డి గారు నేడిక్కడ అన్నారు

సస్యసంరక్షణ ప్రాంతీయ శిక్షణా కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ రెడ్డి రెడ్డి పైవిధంగా అన్నారు ఈ శిక్షణా కేంద్రం రెండు కాలాల పాటు నడుస్తుంది

అమెరికాలో అధిక ధరల సమస్య

వాషింగ్టన్, జనవరి 14

అమెరికాలో ధరలు పెరుగుతున్నాయని అధ్యక్షులు ఐసెన్‌హోవర్ నేడు అమెరికా జాతీయ పత్రికాధిపతులతో ఒక సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు ఈ పరిస్థితిని అదుపులోకి తేకపోతే, ముందు ముందు పన్నుల తగ్గింపుదలం సాధ్యపడ కలదని ఆయన అన్నారు

యూనివర్సిటీ విద్యకు పరివిత్తులు

కేంద్ర విద్యామంత్రి ప్రసంగం

మద్రాసు, జనవరి 15

యూనివర్సిటీ విద్యాభ్యాసానికి కొన్ని పరివిత్తులు విధించాలనీ, అర్హులైన విద్యార్థులు కాలేజీలలో చేరకుండా నివారించాలనీ కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలీ నేడిక్కడ కేంద్ర విద్యా సలహాసంఘం 26 వ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు ఈ సభను మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురామమేధి ప్రారంభించారు

భారతదేశంలో విద్యా వ్యవస్థను పునర్నిర్మించాల్సిన అవసరం చాలాకలదనీ, తుపుపర్వ్యక్తీకరణ కార్యక్రమం జయప్రదం చేయాలంటే కాలేజీలకు, యూనివర్సిటీలకు విద్యార్థుల అవసరమే గాక వారిని ఎగబడటాన్ని అరికట్టాలని ఆయన అన్నారు

హైస్కూలు విద్య పూర్తి కాకముందే విద్యార్థులు కాలేజీలలో ప్రవేశించటానికి అర్హత సంపాదించాలనీ, అందుకుగనుగుణంగా హైస్కూలు విద్యను మార్చవలసిందనీ ఆయన విశదీకరించారు కేవలమనుకరణాత్మకమైన ప్రతిభగల విద్యార్థులను మాత్రమే ఉన్నత విద్యాభ్యాసానికి అనుమతించాలని ఆయన పేర్కొన్నారు

భారతదేశంలో గ్రామీణరంగాలు అభివృద్ధి చెందవలసి వున్నదనీ, విద్యాలయాలలో దానికి అవకాశం కల్పించాలనీ ఆయన అన్నారు

శిఖరాగ్ర సమావేశం

(1 వ పేజీ తరువాయి)

విలేఖరి చెర్లెస్ హుమన్యను సుంతి విలేఖరులగ మంత్రుల సమావేశం అవసర మనుకుంటారా, శిఖరాగ్ర సమావేశం జరగాలంటారా అని అడిగారు

"శిఖరాగ్ర స్థాయిలో సమావేశ జరగాలని చాలకాలంగా మేము ప్రతిపాదిస్తూ వచ్చిన విషయం మీకెరిగినదే ఇప్పటికీ మేము అదేమాట పట్టుపట్టి సమావేశం ఏ స్థాయిలో జరగాలి, లేదా ఎజెండాలో ఏమి ఉండాలి అనే సమస్యలను లేవనెత్తి ఎవరిని కష్టంచారో అసలువిషయాన్ని మర్చిపోతున్నారు" అని మిలోయాన్ అన్నారు

హామర్షెల్డ్‌తో సంభాషణ

పారిస్, జనవరి 15

అనస్తాస్ మికోయాన్ ఈనెల 20 వ తేదీ పారిస్ ప్రధానకార్యదర్శి హామర్షెల్డు అతని కార్యాలయంలో కలుసుకొని మాట్లాడారు అమెరికాలోని సోవియట్ రాయబారి సైరస్ సైరస్ ఈస్టన్, పారిస్‌లోని సోవియట్ కార్యక్రమ ప్రతినిధి ఆర్కాడిసోబోలెవ్‌లుకూడా ఈ సంభాషణల్లో పాల్గొన్నారు

1957 లో బ్రిటిష్‌వారి ఎలీడబెత్, అమెరికన్ ప్రెసిడెంట్ పారిస్ కార్యాలయానికి వచ్చినప్పుడు జరిగిన పోలీసు బందోబస్తు తరువాత, ఈ నేత మికోయాన్ రాక సందర్భంలో జరిగినంత బందోబస్తు ఇతరులకెన్నడూ జరగలేదని అధికారులు తెలిపారు

సోవియట్‌లోని అమెరికా మాజీ రాయబారి భేటీ

న్యూయార్క్, జనవరి 15

న్యూయార్క్ జిల్లా మాజీ గవర్నరూ, 1943-46 మధ్య సోవియటులో అమెరికా రాయబారి అయిన అవెరెల్ హారిమన్ నిన్న మికోయాన్ని కలుసుకొని "చాల నిర్మొహమాటంగా" చర్చలు జరిపారు

రాజకీయాలు, పరిణామం, ప్రపంచ పరిస్థితులను గురించి రెండు గంటల సేపు చర్చించుకున్నామని హారిమన్, సంభాషణల అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

జేమ్స్ కాన్వెల్లర్, ఫోర్డ్ ఫౌండేషన్‌సంస్థ అధ్యక్షులయిన హెన్రీ హీడ్, మోర్గన్ కంపెనీ అధ్యక్షులయిన హెన్రీ అలెగ్జాండర్ మొదలయిన పత్రిక వాణిజ్య ప్రముఖులు కూడా కొందరు ఈ సంభాషణల్లో పాల్గొన్నారు

"అమెరికా, సోవియట్‌ల మధ్య సహజీవన సూత్రం, తత్వాభివృద్ధులకై ఎక్కువగ కృషి జరగాలని మొదటినుండీ కోరుకుంటున్న సోవియటు రాయబారులలో మికోయాన్ ఒకరు" అని హారిమన్ విలేఖరులతో అన్నారు

నిరాయుధీకరణ, బెర్లిన్, మొదలయిన అంతర్జాతీయ సమస్యలన్నిటి విషయంలోనూ అమెరికా ప్రజలందరూ ఎనిసెన్‌హోవర్ వాదనలనే బలపరుస్తున్నారని మికోయాన్‌కి ఖచ్చితంగా చెప్పామని కూడా ఆయన అన్నారు

"హారిమన్, నేనూ పాత స్నేహితులమే రాజకీయాలూ, ఆర్థికసంబంధాలూ మొదలయిన అనేక విషయాలను గురించి మాట్లాడుకున్నామని మికోయాన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

కలకత్తా రేవులో సంక్రాంతి రోజున రేవు కార్మికులు సమ్మెచేయడంవల్ల పనంతా స్తంభించింది

చిన్నారినాట్య మండలి

(విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, జనవరి 15

ఆంధ్ర నాట్య కళాపరిషత్తు థియేటర్ సెంటర్, సంగీత నాటక కళా అకాడమీవారు ఇప్పుడు నిర్వహిస్తున్న నాటకోత్సవాలలో చిన్నారి నాట్యమండలివారు ప్రదర్శించిన రామాయణ, మేఘదూత నృత్యాలు తలమానికాలుగా వున్నాయి

వాల్మీకి రామాయణాన్ని మీకు తెలంగాణా మన కళ్ళముందు ఆడించారు కంటా సంపై నిమిషాలసేపు రామగాథవంతనీ కళ్లకు కట్టి చూపారు ముఖ్యంగా జటాయువధా ఘట్టంలో జటాయువు పోరు సీతకోసం గుండెలను కదిలించే అంత చక్కగా ఒప్పించారు

స్వర్గీయ శ్రీ శాంతిపర్వత్ ఈ చిన్నారి నాట్యమండలిని నిర్మించి రామాయణగాథను జానపద నృత్య శైలిలో ప్రదర్శనయోగ్యం చేశారు

కొందరబాలిక శారదాను మేఘదూతం మేఘదూతానికి ఈ చిన్నారి నాట్యమండలివారు చేపట్టిన నృత్యనాటి పద్ధతి ఒక్కటే నటియైనది అన్నంత రాజకీయకంగా ప్రదర్శించారు

ఉరుములూన్పు, అజ్ఞాతకళ పరిణామం, మన కళ్లముందర అట్టే జరిగిపోతుంది కోరికతో, తల్లడిల్లక తమమితాలైన నృత్యాలు, అందులో ఉదాసులు మెరుపులతో జానపదాలు, పిండి ఆరబోసినట్లు పండువెన్నెల, ప్రకృతి అంతనీ ఉంచు కలిపేసుతో కట్టిన హాయి తుంగం, ధరలహిమాచ్ఛాదిత శైలాల శిఖరాలు ఇవన్నీ చూస్తూవుంటే ప్రేక్షకులు మంత్రముగ్ధులవలె, చిత్రపువులవలె అయిపోతారు

శ్రీ శాంతిపర్వత్ సృష్టి, దానికి తగిన కథలు, కళాకారులు, సాంకేతికజ్ఞులు చేస్తున్నప్రోత్సాహం ఈ చిన్నారి నాట్యమండలికి అంతర్జాతీయ ఖ్యాతి కొనితెగలవడంలో సందేహంలేదు

ఆల్జీరియా నాయకులతో ఫ్రాన్స్ సంప్రతింపులు

త్వరలో జరుగగలవట

పారిస్, జనవరి 15

ఆల్జీరియా విషయంపై పోరాట నాయకులతో ఫ్రెంచి ప్రభుత్వం యుద్ధ విరమణ సంప్రతింపులను జరగవచ్చునని ఆల్జీరియాలోని ఫ్రెంచి జెనిరల్ (అధ్యక్షుని ప్రతినిధి) పారిలోత్రియార్ నేడిక్కడ తెలిపారు అయితే ఆల్జీరియాదేశపరోక్షా యీసంప్రతింపులలో చర్చనీయాంశంగా ఉండబోదని తెలిపారు ఈమధ్యనే ఆల్జీరియా అంటూ వ్యాఖ్యానిస్తున్నారు

ఫ్రెంచి పార్లమెంటుకు డిగోల్ సందేశం

పారిస్, జనవరి 15

ఆల్జీరియాలో శాంతిని నెలకొల్పడం, ఆరంగంలోని రాజకీయ సమస్యలకు పరిష్కారాన్ని సాధించేందుకు తప్పనిసరి అయిన విషయమని ఫ్రాన్స్ అధ్యక్షుడు జనరల్ డిగోల్ ఫ్రెంచిపార్లమెంటుకు నేడు పంపిన ఒక సందేశంలో తెలిపారు రాజకీయంగా, ఆర్థికంగా ఫ్రాన్స్ తిరిగి కోలుకోవడం అనేకమందికి దీనిపైన ఆధారపడి వుందన్నారు

ఎల్లప్పుడు సూపర్ పవర్ బ్యాటరీలనే కోరుకొనండి



వేలకొలది మోటారు కార్లకు ట్రాక్టర్లకు మా సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగింపబడుచున్నవి సాధారణంగా దానినే అందరూ కోరుచున్నారు మీరూ దానిని ఉపయోగించుకోవచ్చు త్వరలోస్టార్టుచేయుటకు ప్రకాశమైన దీపములను ఉత్తరవాదముగా పనిచేయును ఇప్పుడు నవీనముగా ద్రావకములచేత చెడనటువంటి పెషర్‌గాస్ ప్రత్యేకముగా అమర్చబడియున్నది తయారు చేయువారు

SUPER POWER BATTERIES INDIA PRIVATE LTD
Krishna Nivas Charni Road Corner
New Queen's Road BOMBAY 4
హెడ్ ఆఫీసు బొంబాయి

డిస్ట్రిబ్యూటర్లు: రహీ & బ్రదర్సు నార్త్‌బ్లాక్‌కాం 21 కాళేశ్వరరావుమార్కెట్ విజయవాడ

ప్రతి ఆటలోనూ విజయం



విగుమైన కదలికకూ స్ప్రింగ్ యాక్షన్‌కూ బాగా వంటి మరిలేదు — అన్ని ఆటలకూ ఉత్తమ పాదరక్షలైన వుండు కాన్వాస్‌కాక మంచి నాన్‌స్కిడ్‌సోల్ కలిగి బాగా ఇంకా కలిగియుండునవి: అస్సనపోర్ట్ హీల్‌రెస్ట్ కుషన్ ఇన్‌సోల్ మరియు రీ ఇన్‌సోల్స్‌తో టాగార్డ్— యివన్నీ వాడితున్న మొదటి ఎన్నికగా చేయుచున్నవి

Bata
బాటా మా కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్

అమ్మా! ఒక్కమాట యివ్వు వాళ్లిద్దరి ఎళ్లాగా చూసే అదృష్టం నాకెటూలేదు కనీసంలన్నయ్య నువ్వు అమాంతం యిస్తేహాయిగా కన్నుమూస్తాను

నాకు తెలియకుండా నా బిడ్డపెళ్లిచేస్తారా? ఈపెళ్లి ఎలా జరుగుతుందో చూస్తాను

వాళ్ల పెళ్లిరద్దుచేయకోవడమేకాదు మనతో బద్ధవైరం కూడా పెంచుకున్నారు ఎలాగైనా నీ భార్యను నువ్వు చెప్పలో అప్పుడే మీఅమ్మ ఆత్మ శాంతిస్తుంది

వైషమ్యాలను పెంచుకున్నబిడ్డల కుటుంబాలను ఏం చేయాలి

తల్లులు పడే తాపత్రయం చూడాలంటే

అక్కినేని మాంగల్య బలం

సకుటుంబంగా చూడదగిన అత్యుత్తమ చిత్ర

సంపాదకవర్గం: పొట్టూరి హనుమంతరావు (అధ్యక్షులు) కొత్తగడ్డ రాజగోపాలరావు ఏటుకూరి బలరామమూర్తి, చైర్మన్ ఎడిటోరియల్ బోర్డు, కొత్తగడ్డ రాజగోపాలరావు స్వరూపరాణి అక్కి (సింధు) విజయవాడ